నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 25-6-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:254 పేజీలు:6 వెల: రూ.1/-

జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి

హైదరాబాద్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. ఒకేసారి 44 మంది అధికారులను ప్రభుత్వం ట్రాన్స్‌ఫర్ చేసింది. ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా సుల్తానియాను నియమించింది. ఆయనకు ప్రణాళికశాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శిగా కూడా ఆయన కొనసాగనున్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జీవో విడుదలచేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఆ స్థానంలో కొనసాగిన రొనాల్డ్ రోస్‌ను విద్యుత్ శాఖ కమిషనర్‌గా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయనకు జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించారు. చేనేత, హస్తకళల ముఖ్యకార్యదర్శిగా శైలజా రామయ్యను బదిలీ చేశారు. ఆమెకు హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

చురక

ఆధునికం అభివృద్ధి
ఆలోచన పరుగులు
అందిపుచ్చుకోకుంటే
అధోగతి సొరుగులు.

రాయి రప్పలాగ ఉండే
రగలలేని జడత్వం
పురోగామి సమాజాన్ని
పట్టిలాగే మూఢత్వం

–వేల్పుల నారాయణ
9440433475

లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేసిన మోడీ, అమిత్ షా

న్యూఢిల్లీ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)శ్రీ;: లోక్ సభ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతోంది. 18వ లోక్ సభ సమావేశంలో కొత్తగా ఎన్నికైన ఎంపిలు ఇవాళ, రేపు ప్రమాణ స్వీకారాలు చేయనున్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రమాణ స్వీకారం చేయించారు. లోక్‌సభలో ఎంపి ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రులు రాధామోహన్ సింగ్, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఫగ్గన్ సింగ్ కులస్తే, నితిన్ గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్, రామ్మోహన్ నాయుడు కింజారపు, తదితరులు లోక్ సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో అడుగుపెట్టేవారిలో సగానికి పైగా కొత్తవారే ఉన్నారు. మొత్తం 543 మంది సభ్యుల్లో 280 మంది సభ్యులు కొత్తవారు ఉండగా 262 మంది గతంలో లోక్ సభలో సభ్యులుగా పని చేసిన అనుభవం ఉంది. లోక్ సభలో బిజెపి 240, కాంగ్రెస్ 99, సమాజ్‌వాదీ 37, టిఎంసి 29, డిఎంకె 22, టిడిపి 16. జెడియు 12 మంది సభ్యులు ఉండగా మొత్తం 41 పార్టీలక సంబంధించిన సభ్యులు ఉన్నారు. సభ్యుల ప్రమాణస్వీకారం అనంతరం ఎల్లుండి లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఉంటుంది. ఈ నెల 27న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూ ప్రసంగించనున్నారు. వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామా చేశారని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ తెలిపారు. రాహుల్ గాంధీ రాజీనామాను ఆమోదించామని ప్రొటెం స్పీకర్ వెల్లడించారు.

వయనాడ్ స్థానానికి రాహుల్ గాంధీ రాజీనామా - ఆమోదించిన ప్రొటెం స్పీకర్

న్యూఢిల్లీ, జూన్ 24 :కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానానికి రాహుల్ గాంధీ చేసిన రాజీనామా ఆమోదం పొందింది. సోమవారం 18వ లోక్‌సభ మొదటి సెషన్ ప్రారంభంలో ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ఈ సమాచారాన్ని ప్రకటించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు స్థానాల నుంచి గెలిచారు. రెండింటిలో ఆయన రాయ్‌బరేలీ నుంచే కొనసాగాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కేరళలోని వయనాడ్ ఎంపీ స్థానానికి రాజీనామా చేశారు. రాహుల్ గాంధీ రాజీనామాను ఆమోదించినట్లు లోక్ సభ సెక్రటేరియట్ ప్రకటించింది. ఈ మేరకు బులిటెన్ విడుదల చేసింది. రాహుల్ వయనాడ్, రాయ్‌బరేలీ.. ఈ రెండు స్థానాల నుంచి ఎంపీగా ఎన్నికయ్యారని, వయనాడ్ ఎంపీగా ఆయన చేసిన రాజీనామాకు ఆమోదం లభించినట్లు పేర్కొంది.

రెండు స్థానాల్లో పోటీ చేసి గెలిస్తే.. ఎన్నికైన 14 రోజుల్లోగా ఒక స్థానాన్ని రాహుల్ వదులుకోవాల్సి ఉంటుంది. దీంతో నిబంధనను అనుసరించి వయనాడ్‌ను వదులుకున్నారు. ఇకపై ఆయన రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగనున్నారు. ఇక వయనాడ్ నుంచి ప్రియాంకా గాంధీ పోటీ చేయనున్నారు.

నిమ్స్ హాస్పిటల్లో ఈశ్వరమ్మకు ఉపముఖ్యమంత్రి భట్టి పరామర్శ ..

–అమెపై లైంగిక దాడి అమానవీయం అంటూ వ్యాఖ్య
–నిమ్స్ లో చికిత్స పొందుతున్న ఈశ్వరమ్మ
–ప్రభుత్వం అన్ని విధాల అదుకుంటుందని భరోసా ..

నాగర్ కర్నూలు,జూన్ 24 : నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లికి చెందిన చెంచు గిరిజన మహిళ ఈశ్వరమ్మ పై జరిగిన అత్యాచారం ఘటన అమానవీయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితురాలు ఈశ్వరమ్మను కుటుంబ సభ్యులను నేటి ఉదయం పరామర్శించిన అనంతరం ఆయన మంత్రి జూపల్లితో కలిసి మీడియాతో మాట్లాడారు.

మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు తలదించుకునే ఘటన ఇది అని పేర్కొన్నారు. యావత్ సమాజం తీవ్రంగా ఖండించాల్సిన అంశం ఇది అన్నారు. ఘటన సమాచారం తెలిసిన వెంటనే మంత్రి జూపల్లి కృష్ణారావు బాధితురాలను నాగర్ కర్నూల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారని, మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆస్పత్రికి సైతం తరలించారని వివరించారు. ఘటన విషయాన్ని మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు. ఎంత ఖర్చైనా పర్వాలేదు ఈశ్వరమ్మ తిరిగి పూర్తిగా ఆరోగ్యంతో కోలుకునే వరకు ఉచితంగా ప్రభుత్వం వైద్య సహాయం అందిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఇల్లు లేని పక్షంలో ఇందిరమ్మ ఇల్లు, ఇద్దరు పిల్లలను ఆశ్రమ పాఠశాలలో వారు ఎంతవరకు చదువుకుంటాం అంటే అంతవరకు చదివిస్తామని తెలిపారు. సాగుకు వ్యవసాయ భూమి కేటాయించడం వంటి అన్ని చర్యలు ప్రభుత్వపరంగా చేపడతామన్నారు. ఈశ్వరమ్మ ఘటనలో సమీప బంధువులైన బావ, అక్క తోబాటు బయట ఒకరు ఇద్దరు ఉన్నట్టు సమాచారం ఉందని తెలిపారు. నిందితులను ఇప్పటికే రిమాండ్ కు తరలించారని, ఈ ఘటనలో పూర్తి సమాచారం సేకరించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించినట్టు తెలిపారు. మీడియా సమావేశానికి ముందు ఆసుపత్రిలో ఈశ్వరమ్మతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం అందుతున్న వైద్య సహాయం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని, పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేయాలని వైద్య అధికారులను కోరారు.

మన్ననూర్ దర్గాలో భట్టి ప్రార్థనలు

ఇక నేటి ఉదయం శ్రీశైలం పర్యటనకు బయలుదేరిన భట్టి విక్రమార్క అచ్చంపేట నియోజకవర్గం మన్ననూర్ ప్రాంతం వద్ద దర్గా వద్ద ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అలాగే మన్ననూర్ లింగమయ్య స్వామి గుడి వద్ద కూడా పూజలు నిర్వహించారు. వారితో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు , అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ, మేఘారెడ్డి, రాజేష్ రెడ్డి ఉన్నారు.

మల్లన్న దర్శన అనంతరం..

ఈ పర్యటనలో ఆయన ముందుగా శ్రీశైలం మలన్నను దర్శనం చేసుకోనున్నారు.. ఆ తర్వాత శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ టన్నెల్ పవర్ హౌస్ సెంటర్‌ను సందర్శించనున్నారు. అధికారులకు సూచనలు ఇవ్వనున్నారు. ఆ తర్వాత విద్యుత్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు పవర్ హౌస్ నుంచి బయలుదేరి రాత్రి 8 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..

న్యూఢిల్లీ, జూన్ 24 :ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీల బృందం ఇవాళ భేటీ అయ్యారు. రక్షణ శాఖ భూముల బదలాయింపుపై రాజ్ నాథ్ సింగ్ తో ఈ భేటీలో చర్చించారు. హైదరాబాద్ లో రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు అప్పగించాలని కోరారు. కాగా, సాయంత్రం 6.15 గంటలకు గృహ నిర్మాణ శాఖ మంత్రి ఖట్టర్‌తో సీఎం భేటీ కానున్నారు. సీఎం వెంట కాంగ్రెస్ ఎంపీలు కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, బలరాం నాయక్, మల్లురవి, సురేష్ షెట్కార్ తదితరులు ఉన్నారు.

మా మూడో పదవీకాలంలో మేము మూడింతలు కఠోరంగా శ్రమించి, మరి మూడు రెట్ల ఫలితాల ను సాధిస్తాం అని దేశ ప్రజల కు నేను బరోసా ను ఇస్తున్నాను-ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢి ల్లీ, జూన్ 24 :పద్దెనిమిదో లోక్ సభ తాలూకు ఒకటో సమావేశాలు ఈ రోజు న ఆరంభం కావడాని కంటే ముందు ప్రసార మాధ్యమాల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు.

పార్లమెంటు తరహా ప్రజాస్వామ్యం లో ఈ రోజు ఒక గర్వించేటటువంటి మరియు కీర్తివంతం అయినటువంటి రోజు అని ఆయన అభివర్ణిస్తూ, తన ప్రకటన ను మొదలు పెట్టారు. ఈ రోజు స్వాతంత్ర్యం అనంతరం మొట్ట మొదటిసారి గా ప్రమాణస్వీకార కార్యక్రమం నూతన పార్లమెంటు లో జరుగనుంది అని ఆయన తెలిపారు. "ఈ తరహా ముఖ్యమైనటువంటి రోజు న సరిక్రొత్త గా ఎన్నికైన ఎంపీ లకు నేను హృదయ పూర్వకం గా స్వాగతం పలుకుతూ, అందరికీ అభినందనల ను తెలియ జేస్తున్నాను" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ పార్లమెంటు యొక్క రూపకల్ప న భారతదేశం లో సామాన్య వ్యక్తి యొక్క సంకల్పాల ను నెరవేర్చడాని కి ఒక సాధనం అని ప్రధాన మంత్రి అభివర్ణించారు. క్రొత్త ఉత్సాహం తోను, సరిక్రొత్త వేగం తోను ముందుకు పోయేందుకు ఇది ఒక కీలకమైన అవకాశం అని ఆయన అన్నారు. 2047 వ సంవత్సరాని కల్లా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలి అనేటటువంటి లక్ష్యాన్ని సాధించడం కోసం పద్దెనిమిదో లోక్ సభ ఈ రోజు న తన కార్యకలాపాల ను మొదలు పెట్టుకొంటోంది అని ఆయన అన్నారు. ప్రపంచం లో అతి పెద్దది అయినటు వంటి ఎన్నిక ను గొప్పగా నిర్వహిం చడం 140 కోట్ల మంది పౌరులు గర్వపడేటటువంటి సంగతి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. "ఈ ఎన్నికల ప్రక్రియల లో 65 కోట్ల మం ది కి పైగా వోటరులు పాలుపం చుకొన్నారు" అని ప్రధాన మంత్రి అన్నారు. స్వాతంత్ర్యం అనంతర కాలం లో ఒక ప్రభుత్వాని కి మూడో సారి దేశ ప్రజల కు సేవల ను అందించడం కోసం ప్రజాతీర్పు లభించింది. చరిత్ర లో ఈ విధం గా రెండో సారి మాత్రమే జరిగింది అని ఆయన అన్నారు. "60 సంవత్సరాల తరవాత ఈ అవకాశం దక్కడాన్ని పట్టి చూస్తే ఇది గర్వించదగ్గ పరిణామం గా ఉందని చెప్పవచ్చును" అని ఆయన అన్నారు.

మూడో పర్యాయం ప్రభుత్వాన్ని ఎన్నుకొన్నందుకు గాను పౌరుల కు ప్రధాన మంత్రి తన కృతజ్ఞత ను తెలియ జేశారు; ఇది ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యాలకు, విధానాలకు, ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్నటువంటి సమర్పణ భావానికి ఆమోద ముద్ర ను వేసింది అని ఆయన అన్నారు. "గడచిన పదేళ్ళ లో ఒక సంప్రదాయాన్ని ఏర్పరచేందుకు మేము ప్రయత్నించాం, దీనికి కారణం ప్రభుత్వాన్ని నడపడాని కి సంఖ్యాధిక్యత అనేది అవసరం; అయితే ఒక దేశాన్ని నడపాలి అంటే సర్వసమ్మతి అనేది ఎంతో అవసరం అని మేము నమ్మాం" అని ప్రధాన మంత్రి అన్నారు. ఏకాభిప్రాయ సాధన ద్వారా భరత మాత కు సేవ చేయాలనేదే ప్రభుత్వ నిరంతర కృషి గా ఉండింది, మరి 140 కోట్ల మంది పౌరుల ఆశల ను, ఆకాంక్షల ను తీర్చడం కోసం ప్రతి ఒక్కరిని వెంటపెట్టుకొని పోవాలి అని ఆయన అన్నారు.

అందరినీ కలుపుకొని ముందుకు పోవలసిన అవసరం ఉంది; భారతదేశం యొక్క రాజ్యాంగం పరిధి లో నిర్ణయ రూపకల్పన ను వేగవంతం చేయవలసి ఉంది అని ప్రధాన మంత్రి చెప్తూ, పద్దెనిమిదో లోక్ సభ లో అనేక మంది యువ ఎంపీ లు పదవీ ప్రమాణాన్ని స్వీకరించనుండటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం యొక్క సంప్రదాయాల లో పద్దెనిమిదో సంఖ్య కు ఉన్న ప్రాముఖ్యాన్ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, గీత లో పద్దెనిమిది అధ్యాయాలు ఉన్నాయి; అవి కర్మ, కర్తవ్యం, ఇంకా కరుణ ల తాలూకు సందేశాన్ని ఇస్తున్నాయన్నారు. పురాణాలు మరియు ఉప పురాణాలు పద్దెనిమిది ఉన్నాయి; పద్దెనిమిది యొక్క మూల అంకె తొమ్మిది, అది పరిపూర్ణత కు ప్రతీకాత్మకం. మరి భారతదేశం లో చట్టబద్ధం గా వోటు వేసే వయస్సు 18 ఏళ్ళు అని ఆయన వివరించారు. "పద్దెనిమిదో లోక్ సభ భారతదేశాని కి అమృత కాలం గా ఉంది. ఈ యొక్క లోక్ సభ ఏర్పాటు కూడాను ఒక శుభ సంకేతమే" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

రేపటి రోజు న అంటే, జూన్ 25 వ తేదీ న, దేశం లో అత్యవసర స్థితి హయాము అమలై 50 సంవత్సరాలు అవుతున్నాయి; మరి ఇది భారతదేశ ప్రజాస్వామ్యం లో ఒక నల్లటి మచ్చ ను సూచిస్తున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం యొక్క రాజ్యాంగాన్ని పూర్తి గా త్రోసిపుచ్చడం, ప్రజాస్వామ్యాన్ని అణగద్రొక్కడం మరియు దేశాన్ని ఒక కారాగారం గా మార్చివేయడం జరిగిన అటువంటి రోజు ను భారతదేశం లో నవ తరం ఎన్నటికీ మరచి పోదు అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం యొక్క ప్రజాస్వామ్యాన్ని మరియు ప్రజాస్వామిక సంప్రదాయాల ను పరిరక్షిస్తాం అంటూ ఒక సంకల్పాన్ని పౌరులు అందరు తీసుకోవాలి. అలా చేస్తే గనక ఆ తరహా ఘటన మళ్లీ ఎన్నడూ తల ఎత్తదు అని ప్రధాన మంత్రి శ్రీ నరంద్ర మోదీ ఉద్ఘాటించారు. "మనం ఒక చైతన్య భరితమైనటువంటి ప్రజాస్వామ్యం తాలూకు సంకల్పాన్ని తీసుకొందాం, అలాగే భారతదేశం యొక్క రాజ్యాంగానుసారం సామాన్య ప్రజల కలల ను పండించుదాం" అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రజలు ప్రభుత్వాన్ని మూడో సారి ఎన్నుకొన్నందువల్ల ప్రభుత్వం యొక్క బాధ్యత మూడింతలు అయింది అని ప్రధాన మంత్రి నొక్కిపలికారు. ప్రభుత్వం ఇదివరకటి కంటే మూడు రెట్లు కఠోరంగా శ్రమిస్తుందని, అలాగే మూడింతల ఫలితాల ను కూడా అందిస్తుంది అని పౌరుల కు ఆయన హామీ ని ఇచ్చారు.

క్రొత్త గా ఎన్నికైన పార్లమెంటు సభ్యుల పై దేశం ఎన్నో ఆశల ను పెట్టుకొంది అని ప్రధాన మంత్రి చెప్తూ, ఈ అవకాశాన్ని ప్రజల సంక్షేమం, ప్రజల కు సేవ చేయడం కోసం వినియోగించుకోవాలని మరియు ప్రజా హితం లో సాధ్యమైన అన్ని చర్యల ను తీసుకోవాలని ఎంపీ లు అందరికీ ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం యొక్క పాత్ర ను గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రస్తావిస్తూ, వారు వారి యొక్క భూమిక ను పూర్తి స్థాయి లో పోషించాలని ప్రజలు ఆశిస్తున్నారు, అలాగే ప్రజాస్వామ్యం యొక్క హుందాతనాన్ని కాపాడాలని వారు కోరుకొంటున్నారు అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. "విపక్షం ఈ ఆశల ను నెరవేరుస్తుందని నేను ఆశిస్తున్నాను" అని ఆయన అన్నారు. ప్రజలు నినాదాల కు బదులు గా సారాన్ని కోరుకొంటారు అని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సామాన్య పౌరుల యొక్క అంచనాల ను నెరవేర్చడాని కి ఎంపీ లు ప్రయత్నిస్తారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ఆవిష్కరించే సంకల్పాన్ని నెరవేర్చ డానికి పార్లమెంటు సభ్యులు అందరు సమష్టి గా నెరవేర్చాల్సిన బాధ్యత ను తీసుకోవాలని, మరి ప్రజల యొక్క విశ్వాసాన్ని బలపరచాలని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. 25 కోట్ల మంది పౌరులు పేదరికం నుండి బయటకు రావడం అనే పరిణామం భారతదేశం పేదరికం బారి నుండి విముక్తం కావడం లో అతి త్వరలో విజయవంతం కాగలుగుతుందన్న ఒక క్రొత్త నమ్మకాన్ని ఏర్పరచిందని ఆయన అన్నారు. "మన దేశం లోని ప్రజలు, 140 కోట్ల మంది పౌరులు, కష్టించి పని చేయడం లో ఏనాడు వెనుకంజ వేయరు, మనం వారికి వీలైనన్ని ఎక్కువ అవకాశాల ను కల్పించాలి" అని ప్రధాన మంత్రి అన్నారు.

నేటి కందం– నేటికీ అందం

సరిలేనియట్టి విధమున
నరవరులకు సేవజేయ– నవ్య పథమునన్
తెరువబడిన సంస్థ యనుచు
పరిపరి విధముల ప్రపంచ బ్యాంకును దలతున్

(25–6–1946 ప్రపంచ బాంకు కార్యకలాపాలు ప్రారంభించినరోజు)



–రాధశ్రీ
సెల్:9494481210

స్టాండర్డ్ డిడక్షన్ పరిమితితో శాలరీడ్ ట్యాక్స్ పేయర్‌కు ప్రయోజనం

–ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూ ఢిల్లీ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పన్ను చెల్లించేవారికి ఊరటనిచ్చే కబురును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. నిర్మలా సీతారామన్ ఇప్పటికే బడ్జెట్ విషయంలో పబ్లిక్ కన్సల్టేషన్ చేపట్టారు. 2023 బడ్జెట్ లో రూ. 50000 జీతగాళ్లకు, పింఛనుదారులకు స్టాండర్డ్ డిడక్షన్ ప్రవేశపెట్టారు. ఇంకా ట్యాక్సేబుల్ ఇన్కమ్ లో సెక్షన్ 87ఏ కింద రూ. 7 లక్షల వరకు రిబేట్ ఇచ్చారు. వ్యక్తుల ట్యాక్సేబుల్ ఇన్కమ్ రూ. 3 లక్షల పైబడిన వారు 5 శాతం ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంచడం వల్ల జీతగాళ్లకు, ఎక్కువ ఆదాయం వారికి ప్రయోజనం చేకూరగలదు. స్టాండర్డ్ డిడక్షన్ ను మొదట రూ 40000కు ప్రవేశపెట్టినప్పటికీ 2019లో దానిని రూ. 50000 కు పెంచారు. అయితే నేటి జీవన ప్రమాణ స్థాయిని బట్టి చూస్తే ఇదో లెక్కలోకి రాదని తేలుతోంది. అందుకే కనీస పరిమితిని రూ. 1 లక్షకు పెంచాలని చాలా మంది కోరుతున్నారు.

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

హైదరాబాద్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);:: ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ 2024 కు సంబంధించిన మొదటి మరియు రెండో సంవత్సర ఫలితాలను సచివాలయంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు.

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ మొదటి సంవత్సరానికి సంబంధించి మొత్తం 2,54,498 (జనరల్) పరీక్షలు రాయగా అందులో 1,62,520 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు (63.86%) . ఒకేషనల్ కోర్సు లో 18,913 మంది విద్యార్థులు హాజ రు కాగా 10,070 (53.24%) మంది ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవ త్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షకు 1,3 8,477 (జనరల్) మంది రాయగా అందులో 60,615 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు (43.77%). ఒకేషనల్ కోర్సుల్లో 15,136 మంది విద్యార్థులు హాజరు కాగా 7,737 (51.12%) విద్యార్థులు పాస్ అయ్యారు.

వర్షాకాలము వ్యాధుల పట్ల అజాగ్రత్త వద్దు

–ఏమాత్రం అజాగ్రత్త వహించినా వ్యాధులు సోకే అవకాశాలు

హైదరాబాద్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స);: వర్షాకాలము వ్యాధుల కాలం.. ఏమాత్రం అజాగ్రత్త వహించినా వ్యాధులు సోకే అవకాశాలున్నాయి. వారం రోజులుగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. పలు కాలనీలో వరద నీరు నిలిచింది. ప్రైవేటు ఖాళీ స్థలాలు, చెరువులు, కుంటలను తలపిస్తున్నాయి. దోమల ఉధృతి ఇప్పుడిప్పుడే పెరుగుతుంది. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ ,విషజ్వరాలు పొంచి ఉన్నాయి. లోతట్టు కాలనీలు, ముంపు ప్రాంతాలపై తక్షణం స్పెషల్ డ్రైవ్ చేపట్టకపోతే కాలానుగుణంగా వ్యాధులు తప్పవు. వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులపై సీరియస్ గా దృష్టి సారించాలి అని ప్రముఖ సామాజిక కార్యకర్త సాయి చౌదరి తెలిపారు.

వర్షాకాలం వచ్చిందంటే చాలు: రాష్ట్రంలోని పలు పురపాలక సంఘాలు, జిపి లలో నివసిస్తున్న ప్రజలు వర్షాకాలం వచ్చిందంటే చాలు వనికి పోతున్నారు. గ్రామ నగర పంచాయతీల విలీనంతో పురపాలక సంఘాలుగా ఆవిర్భవించినప్పటికీ సెమి అర్బన్ పట్టణాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. చిన్న పల్లెలు, తండాల విలీనంతో గ్రామపంచాయతీలుగా ఏర్పడిన గ్రామపంచాయతీలో కూడా ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. వరుసగా కురిసిన వర్షాలతో లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వ్యాధుల నివారణకు ఇలా..

పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీల పరిధిలోని ముంపు కాలనీలలో వర్షపు నీరు నిలిచిన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. ప్రధాన, అంతర్గత మురుగు కాలువలలో రసాయనాలు పిచికారి చేయాలి. అర్బన్ మలేరియా, ప్రజారోగ్య విభాగాలు బృందాలుగా ఏర్పడి మురికివాడలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. ఇంటింటా సర్వే చేపట్టి కాలానుగుణముగా వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. మలేరియా కార్మికులు నీటి నిల్వలు ఉన్న దగ్గర క్రమం తప్పకుండా ఆయిల్ బాల్స్ ఇతర రసాయనాలు చల్లాలి. దోమల నివారణ కోసం ప్రతిరోజు సాయంత్రం వేళలో ఫాగింగ్ చేపట్టాలి. ప్రతి ఇంట్లో దోమతెరలు వాడేలా చూడాలి. అన్ని ప్రాంతాలలో పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలి. ఇంటింటా చెత్తా సేకరణ 100% చేయాలి. మురుగు కాలువలు శుభ్రం చేయించాలి. ప్రధాన రహదారులు, కాలనీలలో వెంట వెంటనే చెత్తను తరలించాలి. తాగునీటి పరీక్షలు చేయాలి. ఈ సీజన్లో నల్లా నీళ్లు వేడి చేసి కాచి వడగట్టాలి. పైపులైను లీకేజీలు అరికట్టాలి. తాగునీరు కలుషితమవ్వకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని ప్రముఖ సామాజిక కార్యకర్త సాయి చౌదరి పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగిన జూనియర్ డాక్టర్లు.. వైద్య సేవలకు అంతరాయం

హైదరాబాద్, జూన్ 24 :తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూడాలు నిరసనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు నిరవధిక సమ్మెకు దిగారు. సోమవారం ఉస్మానియా మెడికల్ కాలేజీ వద్ద ధర్నాకు చేపట్టారు. ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా అన్ని రకాల విధులను బహిష్కరిస్తున్నట్లు జూనియర్ డాక్టర్ల సంఘం తెలిపింది. దీంతో ఓపీ సేవలు, ఎలక్టివ్ సర్జరీలు, వార్డ్ డ్యూటీలు నిలిచిపోయాయి. తమ డిమాండ్లు పరిష్కరించేదాకా తగ్గేది లేదని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేశారు. దాదాపు 4 వేల మంది ఈ సమ్మెలో పాల్గొంటున్నట్లు సమాచారం. స్టైఫండ్ చెల్లింపులతో పాటు మరో రెండు డిమాండ్ల పరిష్కరించాలని కోరుతున్నారు. నాలుగు రోజులుగా నిరసన తెలుపుతున్నా వైద్యశాఖ మంత్రి, ప్రభుత్వం పట్టించుకోలేదని జూడాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నిరవధిక సమ్మెకు దిగినట్లు తెలిపారు. .

కొత్త ప్రభుత్వం కూడా తమ గోడు పట్టించుకోవడం లేదని జూడాలు మండిపడ్డారు. పలుమార్లు నోటీసులు ఇచ్చినా రోగులకు ఇబ్బంది కలగకూడదనే తిరిగి విధుల్లో చేరామని, అయినా సర్కారులో స్పందన లేక గత్యంతరం లేని పరిస్థితుల్లో విధులు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్లు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. అత్యవసర సేవలు మినహా ఓపీ,వార్డు విభాగాల వైద్య సేవలు నిలిపివేశారు. గాంధీ ఆసుపత్రిలో బయట ప్లకార్డులతో నిరసన వ

డెంగ్యూ, చికెన్‌గున్యా లాంటి ఉష్ణమండల వ్యాధుల వ్యాధుల పట్ల నిర్లక్ష్యమా..!

ఐక్యరాజ్యసమితి వివరణ ప్రకారం డెంగ్యూ, చికెన్‌గున్యా, విషపూరిత పాము కాటు, కుష్ఠు, ఎబోలా లాంటి వ్యాధుల బారిన పడి దాదాపు 1.7 బిలియన్ల ప్రపంచ మానవాళికి తోడుగా 677 మిలియన్ల భారతీయ అభాగ్యులు మంచమెక్కడం, సరైన చికిత్స కోసం ఎదురు చూడడం, అధికులు ప్రాణాలు సహితం కోల్పోవడం జరుగుతున్నదని తేలింది. ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ప్రబలిన ఇలాంటి 13 రకాలకు పైగా వ్యాధులను "నిర్లక్ష్యం చేయబడిన ఉష్ణమండల వ్యాధులు (నెగ్లెక్టెడ్ ట్రోపికల్ డిసీజెస్. ఎన్‌టిడి)" అంటూ ఐరాస నిర్వచించడం విశేషంగా చెప్పవచ్చు. హెచ్‌ఐవి/ఏయిడ్స్, మలేరియా, టిబీ లాంటి వ్యాధుల కట్టడికి లభిస్తున్న ఆర్థిక వనరులు, ఆదరణతో పోల్చితే ఉష్ణమండల, ఉప-ఉష్ణమండల ప్రాంతంలో అతిగా బయట పడుతున్న ఈ ఎన్‌టిడి వర్గపు వ్యాధులకు అడ్డుకట్ట వేయడంలో ప్రపంచ దేశాలు వెనుకబడి ఉన్నాయని తెలుస్తున్నది. ఎన్‌టిడి వ్యాధులు నిరుపేదలను పట్టి పీడించడం, దీర్ఘకాలిక అంగవైకల్యాలు కలిగించడం, రక్తహీనత, దృష్టి దోషం, దీర్ఘకాలిక నొప్పులు, సంతానలేమి, శరీర ఆకృతి చెడిపోవడం, సామాజిక కళంకం బారిన పడడం, ఆర్థికంగా కుటుంబాలు చితికి పోవడం, దేశాభివృద్ధికి విఘాతంగా మారడం అనాదిగా జరుగుతున్నది.

ఎన్‌టిడీ వ్యాధుల కట్టడి పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం:

డెంగ్యూ, చికెన్‌గున్యా, కుష్ఠు, విష పాముల కాటు, ఆస్కారియాసిస్, బురులీ డిసీజ్, ట్రైచూరియాసిస్ లాంటి 13 రకాల ఎన్‌టిడీ అనారోగ్యాల చికిత్సకు సరైన వైద్య విధానాలు కొరవడడం, పరిశోధనలు మందకోడిగా కొనసాగడంతో మిలియన్ల కుటుంబాలు రోడ్డు మీద పడడం కనిపిస్తున్నది. కోవిడ్-19 అకాలంలోటీకా అభివృద్ధికి 2020లో 5.2 బిలియన్ డాలర్లు, వార్షిక పరిశోధనల నిమిత్తం 2022లో 4.22 బిలియన్ల డాలర్ల నిధులు వెచ్చించడం జరిగింది. అదే విధంగా హెచ్‌ఐవి/ఏయిడ్స్, మలేరియా, టిబీ లాంటి వ్యాధుల కట్టడికి సాలీనా 600 మిలియన్ల నుండి 1.35 బిలియన్ డాలర్ల ఖర్చు చేయడం జరిగింది. డెంగ్యూ, చికెన్‌గున్యా, కుష్ఠు, పాము కాటు లాంటి నిర్లక్ష్యం చేయబడిన వ్యాధుల కట్టడి నిమిత్తం చికిత్సలు/పరిశోధనలకు ఏడాదికి 10 - 80 మిలియన్ డాలర్లు మాత్రమే వెచ్చించడంతో ఈ వ్యాధుల బారిన పడిన పేదల ప్రాణాలకు భద్రత కరువైంది. ఎన్‌టిడి వర్గ వ్యాధుల బారిన 677 మిలియన్ల ఇండియన్స్, 139 మిలియన్ల నైజీరియన్స్, 79 మిలియన్ల ఇండొనేషియన్స్, 71 మిలియన్ల ఇథియోపియన్స్, 56 మిలియన్ల బంగ్లాదేశీ పేదలకు సరైన వైద్య సదుపాయాలు కల్పించక పోవడం విచారకరం, ఖండనీయం. ఇదే జాబితాలో కాంగో, టాంజానియా, ఉగాండా, పాకిస్థాన్, మెక్సికో లాంటి దేశాలు కూడా ఈ జాబితాలో చోటు దక్కించుతున్నాయి. యూరొప్, నార్త్ అమెరికాల్లో ఎన్‌టిడి వ్యాధులతో మరణించే ప్రజల సంఖ్య చాలా తక్కువ. ఎన్‌టిడీ వ్యాధుల కట్టడి మార్గాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ఐరాస నేతృత్వంతో ప్రతి ఏట 30 జనవరిన "ప్రపంచ ఎన్‌టిడీ అవగాహన దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. 2023 నాటికి 50కి పైగా దేశాలు ఏదో ఒక ఎన్‌టిడీ వ్యాధిని నిర్మూలించడం జరిగింది. నేడు 'నోమా' అనబడే వ్యాధిని కూడా ఈ వర్గంలో చేర్చి 2030 నాటికి 100 దేశాల్లో కనీసం ఒక్క ఎన్‌టిడీ వ్యాధిని కట్టడి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

భారతాన్ని కుదిపేస్తున్న ఎన్‌టిడీ వ్యాధులు:

భారతదేశంలో 2019 ఏడాదిలో 17,500 మంది డెంగ్యూ సోకి ప్రాణాలు కోల్పోగా, 50,00 మంది పాము కాటుతో మరణించగా, 2022లో ఒక లక్ష లెప్రసీ కేసులు నమోదు కావడం విచారకరం. పొరుగు దేశాలతో పోల్చితే భారత్‌లో ఈ వ్యాధుల తీవ్రత అధికంగా ఉండడం గమనించారు. ఎన్‌టిడీ వ్యాధుల పరిశోధనలు, నిర్ధారణ విధానాలు, ఔషధ రూపకల్పన, కొత్త టెక్నాలజీ ఉపయోగం, ప్రపంచ సామాన్యుల దృష్టిని ఆకర్షించడం మొదలగు అంశాలకు అధిక ప్రాధాన్యం కన్పించడం లేదు. మెరుగైన పరిశోధనలు, చికిత్స విధానాలు కొనసాగిన ఫలితంగానే రివర్ బ్లైండ్‌నెస్, లింఫటిక్ ఫైలేరియాసిస్, ట్రాకోమా, గ్వీనీ వర్మ్ లాంటి వ్యాధుల నిర్మూలన జరిగినట్లు, ఇదే ఒరవడి కొనసాగితే ఎన్‌టిడీ వ్యాధుల కట్టడి కూడా సఫలం కావచ్చని గమనించాలి.

ఎన్‌టిడీ వ్యాధుల నిర్మూలన నిమిత్తం భారత ప్రభుత్వం "నేషనల్ ర్యాబిస్ కంట్రోల్ ప్రోగ్రామ్", "నేషనల్ వెక్టర్ బార్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్", "నేషనల్ లెప్రసీ కంట్రోల్ ప్రోగ్రామ్", "నేషనల్ హెల్త్ పాలసీ", "నేషనల్ పాలసీ ఆన్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రేర్ డిసీజెస్", "ఎలిమినేషన్ ఆఫ్ లిఫటిక్ ఫైలేరియాసిస్" లాంటి పథకాలను అమలు చేస్తూ కొంత ఉపశమనాన్ని కల్పిస్తున్నది. నిర్లక్ష్యం చేసిన ఈ వ్యాధులకు అడ్డుకట్ట వేయడంలో ఆయా దేశాల ప్రభుత్వాలు పకడ్బందీ పథకాలు అమలు చేస్తూ ఎన్‌టిడీ కనిపించని దేశాలుగా రూపాంతరం చెందాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

హరిత అమ్మోనియా వార్షిక కేటాయింపు 5 లక్షల టన్నుల నుంచి 7.5 లక్షల టన్నులకు పెంపు

న్యూఢిల్లీ, జూన్ 24 :దేశంలో 2030 నాటికి ఏటా 5 మిలియన్ టన్నుల హరిత ఉదజని ఉత్పాదక సామర్థ్యం సాధించే లక్ష్యంతో నవ్య-పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ (ఎంఎన్‌ఆర్ఇ) జాతీయ హరిత ఉదజని మిషన్ (ఎన్‌జిహెచ్‌ఎం)ను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 'ఎన్‌జిహెచ్‌ఎం' పరిధిలో (మోడ్2ఎ కింద) హరిత అమ్మోనియా ఉత్పత్తి సేకరణపై ప్రోత్సాహక సంబంధిత 'సైట్' (ఎస్ఐజిహెచ్‌టి) కార్యక్రమ అంశం- ఎఎ పథకంపై 16.01.2024న మార్గదర్శకాలను జారీ చేసింది. 'మోడ్2ఎ' అన్నది ఎరువుల రంగ అవసరాలను తీర్చడానికి ఉద్దేశించినది. ఈ నేపథ్యంలో దీని తొలి విడత (ట్రాంచ్- ఎ) బిడ్డింగ్ కింద సంవత్సరానికి 5,50,000 టన్నుల హరిత అమ్మోనియా ఉత్పాదక సామర్థ్యం సాధించాలని మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నాయి. అనంతరం భారత సౌరశక్తి సంస్థ (ఎస్ఇసిఐ) ఉత్పత్తి వ్యయం ఆధారిత పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా హరిత అమ్మోనియా ఉత్పత్తిదారుల 'ఎంపిక కోసం అభ్యర్థన' (ఆర్ఎఫ్ఎస్) జారీ చేసింది.

మిషన్ అమలు వేగం పుంజుకుంటున్న నేపథ్యంలో వివిధ రంగాల నుంచి హరిత ఉదజనితోపాటు దాని ఉత్పన్నకాలకూడా డిమాండ్ పెరుగుతోంది. తదనుగుణంగా ఎరువుల రంగం నుంచి హరిత అమ్మోనియా డిమాండ్ కూడా పెరుగుతుండటంతో 16.01.2024నాటి పథకం మార్గదర్శకాలను సవరించాలని 'ఎంఎన్‌ఆర్ఇ' నిశ్చయానికి వచ్చింది. ఆ మేరకు ఎరువుల రంగానికి 'మోడ్ 2ఎ' కింద కేటాయింపులను సంవత్సరానికి 2 లక్షల టన్నుల మేర పెంచాలని నిర్ణయించింది. దీని ప్రకారం- హరిత అమ్మోనియా వార్షిక కేటాయింపు ప్రస్తుత 5,50,000 టన్నుల నుంచి 7,50,000 టన్నులకు పెరుగుతుంది. దేశంలో హరిత ఉదజని, దాని ఉత్పన్నకాల డిమాండ్ సృష్టి దిశగా ఇదొక కీలక ముందడుగు కానుంది (సవరణ ఉత్తర్వు కోసం ఈ లింక్ మీద క్లిక్ చేయవచ్చు).

జాతీయ హరిత ఉదజని మిషన్ (ఎన్‌జిహెచ్‌ఎం)ను 2023 జనవరి 4న ప్రారంభమైంది. దీన్ని రూ.19,744 కోట్ల అంచనా వ్యయంతో 2029-30 ఆర్థిక సంవత్సరం దాకా కొనసాగించాలన్నది ప్రభుత్వ నిర్ణయం. పరిశుభ్ర ఇంధనం ద్వారా స్వావలంబన సాధించాలనే భారతదేశ లక్ష్యానికి ఈ నిర్ణయం తోడ్పడుతుంది. అలాగే ప్రపంచ పరిశుభ్ర ఇంధన పరివర్తనకు ఇది ప్రేరణగా నిలుస్తుంది. అలాగే ఆర్థిక వ్యవస్థలో కర్బన ఉద్గారాల గణనీయ తగ్గింపునకు బాటలు వేస్తుంది. అంతేకాకుండా శిలాజ ఇంధన దిగుమతులపై పరాధీనత తగ్గుతుంది. ముఖ్యంగా హరిత ఉదజని రంగంలో సాంకేతికత, మార్కెట్ పరంగా భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపుతుంది.

కీలక వ్యూహాత్మక ఖనిజాల నాలుగో విడత వేలం ప్రారంభించనున్న గనుల మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జూన్ 24 :కీలక, వ్యూహాత్మక ఖనిజ క్షేత్రాల 4వ వేలం ప్రక్రియను కేంద్ర బొగ్గు-గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి, సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దూబే 2024 జూన్ 24న ప్రారంభిస్తారు. న్యూఢిల్లీలోని సీజీవో భవన సముదాయంలోగల స్కోప్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం మొదలవుతుంది.

దేశ ఆర్థికాభివృద్ధి, ఖనిజ భద్రత రెండింటిపరంగా కీలక ఖనిజాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. వాటి కొరత లేదా వెలికితీత-శుద్ధి తదితరాల కోసం కొన్ని దేశాలపై ఆధారపడాల్సి రావడం మన సరఫరా శ్రేణికి హానికరం కాగలదు. అందుకే 'గనులు-ఖనిజాల అభివృద్ధి- నియంత్రణ (ఎంఎండిఆర్) చట్టం' 2023లో సవరించబడింది. దీనికింద 24 రకాల కీలక, వ్యూహాత్మక ఖనిజాలపై ఖనిజ రాయితీ మంజూరు అధికారం కేంద్ర ప్రభుత్వానికి దఖలుపడింది.

కాగా, కేంద్ర ప్రభుత్వం 14 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలో 3 విడతలుగా 38 కీలక-వ్యూహాత్మక ఖనిజ క్షేత్రాల వేలాన్ని ఇప్పటికే ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత వేలం ప్రక్రియలో భాగంగా 2023 నవంబర్ 29నాటి 1వ విడతలో ఎంపిక చేసిన బిడ్డర్ల పేర్లు ప్రకటించబడతాయి.

అంతేకాకుండా 02 ప్రకటిత ప్రైవేట్ అన్వేషణ సంస్థలకు (ఎన్ఎఇ) ధ్రువీకరణ పత్రాలను కూడా అందజేస్తారు. అలాగే ఖనిజ వనరుల వెలికితీత సామర్థ్యం పెంపు, ఆచరణీయ ఆర్థిక మిశ్రమాలు, లోహాలుగా మార్చేందుకు మంజూరు లేఖలను అంకుర సంస్థలు, పరిశోధన-అభివృద్ధి సంస్థలకు అందజేస్తారు. అదే సమయంలో అన్వేషణ లైసెన్సు దారుల ద్వారా అన్వేషణ వ్యయం పాక్షిక వాపసు పథకం కూడా ప్రకటించబడుతుంది.

ఝార్ ఖండ్‌లో భూగర్భంలో బొగ్గు నుండి గ్యాస్ ను ఉత్పత్తి చేయడం కోసం ఉద్దేశించిన మొట్ట మొదటి ప్రయోగాత్మక ప్రాజెక్టు ను మొదలు పెట్టిన బొగ్గు మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జూన్ 24 :బొగ్గు మంత్రిత్వ శాఖ యొక్క వ్యూహాత్మక నిర్దేశకత్వం లో భాగంగా, ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఇసిఎల్) ఝార్ ఖండ్ లోని జామ్ తాడా జిల్లా లో గల కస్తా బొగ్గు బ్లాకు లో అండర్ గ్రౌండ్ కోల్ గేసిఫికేశన్ (యుసిజి) సంబంధి వినూత్నమైన పైలట్ ప్రాజెక్టు ను మొదలుపెట్టింది. బొగ్గు రంగం లో క్రియాత్మకమైన వివిధీకరణ ప్రయాసల ను తీసుకు రావాలన్నదే మంత్రిత్వ శాఖ ఉద్దేశ్యం గా ఉంది. నిక్షేపాల లో కోల్ గేసిఫికేశన్ ప్రక్రియ ను ఉపయోగించి మీథేన్, హైడ్రోజన్, కార్బన్ మోనాక్సైడ్, ఇంకా కార్బన్ డైఆక్సైడ్ ల వంటి విలువైన గ్యాసుల ను ఉత్పత్తి చేయాలని, తద్వారా బొగ్గు పరిశ్రమ లో విప్లవాత్మకమైన మార్పు ను తీసుకు రావాలని ఈ తొలి మార్గదర్శక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నది. ఈ గ్యాసుల ను సింథెటిక్ నేచరల్ గ్యాస్, ఇంధనాలు, ఎరువులు, విస్ఫోటకాలు మరియు ఇతర పారిశ్రమిక వినియోగాల కోసం రాసాయనిక ఫీడ్ స్టాక్ స్ ను ఉత్పత్తి చేయడం కోసం ఉపయోగించడం జరుగుతుంది. కోల్ గేసిఫికేశన్ ప్రాజెక్టుల ను ప్రోత్సహించడం కోసం, బొగ్గు ను విభిన్నమైన అధిక విలువ ను కలిగివుండేటటువంటి రాసాయనిక ఉత్పాదనల లోకి మార్చుతూ దీని సామర్థ్యాన్ని పూర్తి స్థాయి లో ఉపయోగం లోకి తీసుకురావడం కోసం బొగ్గు మంత్రిత్వ శాఖ కంకణం కట్టుకొంది.

సాంప్రదాయక గనుల త్రవ్వకం పద్ధతుల లో బొగ్గు వనరుల వెలికితీత ఆర్థికం గా అంతగా లాభసాటి కానటువంటి స్థితి లో ఒక విశేషమైన ప్రయోజనాన్ని భూగర్భ కోల్ గ్యాసిఫికేశన్ ప్రక్రియ అందిస్తున్నది. ఈ ప్రయోగాత్మక పథకం కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) కు మరియు సిఐఎల్ అనుబంధ వ్యాపార సంస్థల కు ఒక ముఖ్యమైన మైలురాయి అని చెప్పాలి. అంతేకాక ఇది భారతదేశాన్ని ఉన్నత కోల్ గేసిఫికేశన్ సాంకేతికత లను అక్కున చేర్చుకోవడం లో నాయకత్వ స్థానం లో నిలబెట్టగలదు కూడాను.

బొగ్గు మరియు లిగ్నైట్ నిక్షేపాలు ఉన్న ప్రాంతాల లో అండర్ గ్రౌండ్ కోల్ గేసిఫికేశన్ ప్రక్రియ ను చేపట్టడం కోసం ఒక సమగ్రమైన పాలిసీ ఫ్రేమ్ వర్కు కు బొగ్గు మంత్రిత్వ శాఖ 2015 వ సంవత్సరం డిసెంబరు లో ఆమోదాన్ని తెలియజేసింది. ఈ విధానాని కి అనుగుణం గా, భారతదేశం లో గనుల త్రవ్వకం సంబంధి స్థితుల కు సరిపడే విధం గా యుసిజి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణ లోకి తీసుకు రావడానికి గాను కస్తా కోల్ బ్లాకు ను కోల్ ఇండియా ఎంపిక చేసింది. రాంచీ లోని సిఎమ్ పిడిఐ మరియు కెనడా కు చెందిన ఎర్గో ఎక్సర్జీ టెక్నాలజీస్ ఇంక్ (ఇఇటిఐ) ల సహకారం తో ఇసిఎల్ ఆధ్వర్యం లో ఈ ప్రాజెక్టు ను రెండు సంవత్సరాల పాటు నిర్వహించడం జరుగుతుంది. మరి దీనిలో రెండు దశలు భాగం గా ఉన్నాయి.

ఒకటో దశ ను 2024 జూన్ 22 వ తేదీ నాడు ప్రారంభించడమైంది. బోర్ హోల్ డ్రిలింగ్ ద్వారా మరియు కీలకమైన పరీక్షల ను చేయడం ద్వారా సాంకేతిక సాధ్యత్వం సంబంధి నివేదిక ను రూపొందించవలసి ఉంటుంది. రెండో దశ లో ప్రయోగాత్మక ప్రాతిపదిక న కోల్ గేసిఫికేశన్ పైన దృష్టి ని కేంద్రీకరించడం జరుగుతుంది. సిఐఎల్ కు చెందిన ఆర్‌డి బోర్డ్ ఆర్థిక సహాయాన్ని అందించే టటువంటి ఈ మహత్వాకాంక్ష యుక్తమైన ఆర్‌డి ప్రాజెక్టు కు ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ స్ లిమిటెడ్ మరియు ఎర్గో ఎక్సర్జీ లు ఉప కార్యనిర్వహణ ఏజెన్సీలు గా ఉంటాయి. ఈ పైలట్ ప్రాజెక్టు ను విజయవంతం గా అమలు పరచిన పక్షం లో ఇది భారతదేశం యొక్క శక్తి రంగం లో పరివర్తనకారి అవకాశాలు అందివస్తాయన్న ఆశ ఉంది. ఇది దేశం లో బొగ్గు వనరుల ను దీర్ఘకాల ప్రాతిపదిక న మరింత సమర్థం గా ఉపయోగించగలిగే సామర్థ్యాన్ని చాటి చెబుతుంది.

ఈ మార్గదర్శక ప్రాయమైన కార్యక్రమం విజయవంతం గా అమలు కావడం కోసం బొగ్గు మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమర్థన ను అందించాలని భావిస్తున్నది. ఈ పరిణామం భారతదేశం లో శక్తి రంగ ముఖచిత్రం పైన సకారాత్మక ప్రభావాన్ని ప్రసరింప చేయగలదని ఆశ పడుతున్నది. ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ స్ లిమిటెడ్ (ఇసిఎల్) నాయకత్వం లో సాగనున్న ఈ వ్యూహాత్మక కార్యక్రమం కోల్ గేసిఫికేశన్ సంబంధి సాంకేతికత లో ఒక ముఖ్యమైన ముందడుగు అని చెప్పాలి. ఇది శక్తి రంగం సురక్ష ను వృద్ధి చెందింప చేయడం తో పాటు సతత వికాసాని కి ఊతాన్ని ఇస్తుంది. ఈ ప్రయోగాత్మక పథకం ముందుకు సాగి పోయే క్రమం లో బొగ్గు వనరుల వినియోగం లో ఒక క్రొత్త ప్రమాణాల ను స్థాపించాలన్న లక్ష్యం తో భారతదేశం శక్తి రంగం లో స్వయం సమృద్ధి దిశ లో మహత్వపూర్ణమైన తోడ్పాటు ను అందించనుంది. బొగ్గు రంగం లో నూతన ఆవిష్కరణల కు మరియు సామర్థ్యం వినియోగాని కి అండదండ ల ను అందించాలనే, దేశ ప్రజల కు రాబోయే కాలం లో పర్యావరణ పరం గా చిరకాలికమైన శక్తి వనరుల ను మరియు ఆటుపోటుల కు తట్టుకొని నిలచే తరహా శక్తి వనరుల ను అందించడాని కి బాట ను పరచాలనే లక్ష్యాల కు బొగ్గు మంత్రిత్వ శాఖ తనను తాను అంకితం చేసుకొంది.

మద్యం, మట్టికి.. కొత్త పాలసీలు .. గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు వెల్లడి

అమరావతి, జూన్ 24 : ఏపీ గనులు , భూగర్భ శాఖ , ఎక్సైజ్ శాఖల మంత్రిగా కొల్లు రవీంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సెక్రటేరియట్ మూడో బ్లాక్ లో ఆయన తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు మంత్రి తన సతీమణి కొల్లు నీలిమసహా కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రికి గనుల శాఖ ప్రధాన కార్యదర్శి యువరాజ్, గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. చంద్రబాబు పవన్ కల్యాణ్, లోకేష్, బీజేపీ ఆశీస్సులతో మంత్రిగా బాధ్యతలు చేపట్టానన్నారు. కీలక శాఖలకు తనకు అవకాశం ఇచ్చారని, తన పదవిని బాధ్యతగా భావిస్తున్నానన్నారు. గత ఐదేళ్లలో ఎక్సైజ్ శాఖను భ్రష్టు పట్టించారని, ప్రజల మాన ప్రాణాలకు విలువ లేకుండా చేశారని, ఎక్సైజ్ శాఖను మొత్తం నిర్వీరం చేశారని మండిపడ్డారు.

అక్రమాలను బయటకు తీసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదను ప్రభుత్వ ఆదాయానికి కాకుండా సొంత అవసరాలకు వినియోగించుకున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ రెండు శాఖల్లో త్వరలో కొత్త పాలసీని తీసుకొస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. గతంలో ఇసుకలో భారీగా అక్రమాలు జరిగాయని, జగన్ మద్యపాన నిషేదం అని చెప్పి మద్యాన్ని తాకట్టు పెట్టి రూ. 30 వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. నిషేధం అన్నప్పుడు అప్పులు ఎలా తెచ్చారో చెప్పాలన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు? ఎక్కడికక్కడ ఏజెంట్‌లను పెట్టుకొని దోపిడీ చేయడంపై తన క్యాబినెట్‌లో చర్చిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

ఎట్టకేలకు సర్వే ప్రారంభం..

-కబ్జాచెరువులోనే మత్స్యకారుల నిరసన

ఆదిలాబాద్, జూన్ 24 : ఎట్టకేలకు కబ్జాకు గురైన చెరువు సర్వే ప్రారంభమైంది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కిష్టాపూర్ కబ్జాకు గురైన ఊర చెరువులో సోమవారం ఉదయం11 గంటలకు ఎట్టకేలకు సర్వే చేపట్టారు. ఆ చెరువు 30 ఎకరాల 12 గుంటల విస్తీర్ణంలో ఉంది. మండలంలోని కిష్టాపూర్, కొత్తూరుపల్లి, దేవునిగూడ, మన్నెగూడ, చర్లపల్లి గంగపుత్రుల, రైతుల సమక్షంలో జన్నారం డివిజన్ డిప్యూటీ ఈఈ వెంకటేశం, జేఈఈ రాజు, వర్క్ ఇన్స్పెక్టర్ మామిడి శంకర్, మండల సర్వేయర్ వల్లభనేని సురేష్, లైసెన్సుడ్ సర్వేయర్ దాముక సుధాకర్ లు సర్వే చేస్తున్నారు.

సర్వేలో చెరువు శిఖం, ఎఫ్.టి.ఎల్ లెవెల్ హద్దులు నిర్ణయించి హద్దురాళ్ళను పెట్టనున్నారు. ఈ సందర్భంగా చర్లపల్లి మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు తోకల నర్సయ్య మాట్లాడుతూ?.. చెరువు శిఖం, ఎఫ్.టి.ఎల్ లెవెల్ లో హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. శిఖం భూమిలోని పట్టాలన్నింటినీ రద్దు చేసే వరకు చెరువులోనే తమ ధర్నా చేస్తూ నిరసన కొనసాగుతుందన్నారు. చెరును కాపాడుకోవడమే తమ ఉద్దేశమని ఆయన చెప్పారు.

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్‌గా ఏవీ రంగనాథ్

హైదరాబాద్, జూన్ 24 :ప్రస్తుతం మల్టీజోన్ వన్ కు ఐజీగా ఉన్న ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ కొత్త బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది.. తాజాగా ఆయనను జీహెచ్ఎంసీ, విజిలెన్స్, విపత్తు నిర్వహణ కమిషనర్‌గా రంగనాథ్‌ను నియమించింది. హైదరాబాద్ గత కొన్ని సంవత్సరాలుగా భారీ వర్షాలు, వరదలతో ఆగం అగమవుతున్నది.. దీనిని దృష్టిలో ఉంచుకుని సమర్థుడైన ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ ను ఏరి కోరి రేవంత్ ప్రభుత్వం జిహెచ్ఎంసి, విపత్తు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్‌గా నియమించింది. అలాగే విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ విధులను కూడా అయనకే కేటాయించింది.

మెగాస్టార్‌ని కలిసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, జూన్ 24 :కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ ఈరోజు మెగాస్టార్ చిరంజీవిని కలిశారు. హైదరాబాద్‌లోని చిరంజీవి నివాసానికి వెళ్లిన బండి సంజయ్.. చిరంజీవితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. దీనిపై బండి సంజయ్ కూడా చిరంజీవిని కలిసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

దాంతో పాటు "నా అన్నయ్య మెగాస్టార్ చిరంజీవిని కలవడం ఎప్పుడూ ఆనందంగా ఉంటుంది. చిరంజీవి వినయపూర్వకమైన వ్యక్తి, నా శ్రేయోభిలాషి. నేను విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి ఆయన సినిమాలకు అభిమానిని" అని ట్వీట్ చేశాడు.

జూనియర్ డాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి..

-జీజీహెచ్ వద్ద జూనియర్ డాక్టర్ల సమ్మె ..

-సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదు..

-జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చంద్రకాంత్, ఉపాధ్యక్షులు సురేష్

నిజామాబాద్, జూన్ 24 :ప్రభుత్వం జూనియర్ డాక్టర్స్ సమస్యలు పరిష్కరించాలని జూనియర్స్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చంద్రకాంత్, ఉపాధ్యక్షులు సురేష్ డిమాండ్ చేశారు. జూనియర్ డాక్టర్ల సమస్యల పరిష్కారం కోసం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద సమ్మె చేపట్టారు.

సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా 10వ తేదీలోగా స్టైపండ్ జమ చేసేలా గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలన్నారు.

సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు.

పదేండ్లు పూర్తయిన నేపథ్యంలో ఎంబీబీఎస్ సీట్లలో 15 శాతం ఉమ్మడి కోటాను తెలంగాణ విద్యా ర్థులకే దక్కేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టల్ భవనాలను నిర్మించకపోవటంతో పీజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మౌలిక వసతులు మెరుగు పరచాలన్నారు. జూనియర్ డాక్టర్ల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు జూనియర్ డాక్టర్ల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు.

ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లు ఏర్పాటుకు శ్రీకారం

హైదరాబాద్, జూన్ 24 : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలను వేర్వేరు చోట్ల కాకుండా ఒకేచోట ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌లను నిర్మించనున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఈ క్యాంపస్‌ల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులతో నేడు సమీక్షించారు. ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌ల నిర్మాణానికి ఆర్కిటెక్ట్స్ రూపొందించిన పలు నమూనాలను పరిశీలించారు.

దాదాపు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలోని ప్రాంగణంలో ఈ సమీకృత గురుకులాల సముదాయం ఏర్పాటు చేయనున్నారు. ఒకే చోట ఈ భవనాలు నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తెలుగులో ప్రమాణం చేసిన రామ్మోహన్ నాయుడు

అమరావతి, జూన్ 24 :18వ లోక్‌సభ తొలి సమావేశాలు కొనసాగుతున్నాయి. సభ్యులతో ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రమాణం స్వీకారం చేయిస్తున్నారు. తొలుత ప్రధాని మోదీ వారణాసి ఎంపీగా ప్రమాణం చేశారు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులు ప్రమాణం చేస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి కింజరాప్ రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

ఈరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారు మంగళవారం ప్రమాణ స్వీకారం చేస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం మొదలవుతుంది. ఈ నెల 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ సమావేశాలు కూడా ప్రారంభమవుతాయి. అదే రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించనున్నారు.

ఇక సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు.

ఉత్తమ సేవలకు విశిష్ట పురస్కారం..20 మంది పోలీస్ అధికారులకు సేవా పతకాలు

ఆదిలాబాద్, జూన్ 24 :పోలీస్ శాఖలో క్రమశిక్షణ అంకితభావంతో ఉత్తమ సేవలందించిన 20 మంది పోలీస్ అధికారులకు రాష్ట్ర పోలీస్ శాఖ సేవా పతకాల కింద పురస్కారాలను అందజేయనుంది. విధినిర్వహణలో విశిష్ట సేవలు అందించిన 20 మంది పోలీసు అధికారుల జాబితాను ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ అలం ప్రకటించి వారిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలోఉత్తమ సేవలందించిన వారికి ప్రతి ఏటా సేవా పతకాలను ప్రధానం చేస్తుంది.

ఈ జాబితాలో ఒకరు ఉత్తమ సేవా పథకాన్ని అందుకోనుండగా 19 మంది సేవా పతకాల కింద ఎంపిక కావడం గమనార్హం.

ఉత్తమ సేవా పథకం కింద ఆదిలాబాద్ ఏఆర్ ఎస్ ఐ పి .యువరాజ్ ఎంపిక కాగా, సేవా పతకం కింద ఎంపికైన వారిలో 19 మంది ఉన్నారు. వీరిలోజి.వి. రమణ రెడ్డి, బోత్ ఎస్ ఐ, బి. శివరామ్ తాంసి ఎస్ఐ,ఎన్ .ముకుంద్ రావు, ఉట్నూర్ ఏఎస్ఐ, కె రమేష్ నేరడిగొండ ఏఎస్ఐ, కె భీంరావు ఇందర్వెల్లి ఏఎస్ఐ, ఆర్. ఆత్మారానీ, ఉమెన్ ఎస్సై ఆదిలాబాద్,ఆర్. బలీరామ్,గుడిహత్నూర్. ఆర్ .గణపతి భీంపూర్ ఏఎస్ఐ, వెంకటమ్మ, ఎ-టౌన్ మహిళా ఏ ఎస్ ఐ ,ఎం జయలక్ష్మి ఎఎ-టౌన్ మహిళా విభాగం ఏఎస్ఐ ఎన్ పోశెట్టి, ఆదిలాబాద్ ఏ ఆర్, బి సురేష్,ఎస్ లక్ష్మణ్ ఏ ఎస్ ఐ లు, కె గణపతి, తాప్సి హెడ్ కానిస్టేబుల్, కె వెంకట్ రావు, జైనథ్ హెడ్ కానిస్టేబుల్ రాజన్న, ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఆదిలాబాద్ ఎండి జాఫర్ ఉద్దీన్ జఫర్ ఉద్దీన్ ఆదిలాబాద్ ఏఆర్,షేక్ అమీర్, ఆదిలాబాద్ ఏ ఆర్. జె దేవిదాస్ ఇందర్వెల్లి పిసి,బి సురేష్ ఎ ఆర్ ఎస్ ఐ ఆదిలాబాద్ ఉన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు అవార్డుల పంట తీసుకొచ్చిన 20 మందిని ఆదివారం ఎస్పీ అభినందించారు.

అందెవెల్లి పెద్దవాగు బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యం..

-రెండు మండలాలకు తెగిపోయిన రవాణా సౌకర్యం..

-జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

ఆదిలాబాద్, జూన్ 24 :కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం అంధవెల్లి గ్రామంలోని పెద్దవాగు బ్రిడ్జీ తాత్కాలిక అప్రోచ్ రోడ్ కూలిపోవడంతో నిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు నిరవధిక నిరాహార దీక్ష నిర్వహించారు. వీరికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మద్దతు పలికారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. కాగజ్ నగర్ మండలం అందవెల్లి వద్ద పెద్దవాగు బ్రిడ్జి ఇసుక అక్రమ తవ్వకాల వలన గతంలోనే కూలిపోయిందన్నారు. బ్రిడ్జి పుననిర్మాణాన్ని ప్రారంభించి ఏడాది దాటినా అప్రోచ్ రోడ్డు పని పూర్తి కాలేదన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇంచార్జి మంత్రిగా పనిచేస్తున్న సీతక్క కాంగ్రెస్ నాయకులను వెంటబెట్టుకుని ఈ బ్రిడ్జి పరిశీలనకు రావడం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన వర్షాలు పడేలోపు ఈ బ్రిడ్జి పున నిర్మాణాన్ని పూర్తి చేసి రెండు మండలాల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని పత్రికా ముఖంగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సదరు కాంట్రాక్టర్ కు బిల్లులు సకాలంలో చెల్లించక పోవడంతో అతను అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టలేదన్నారు. దీంతో తొలకరి వర్షాలకే నదీ గర్భంలో ఉన్న తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయిందన్నారు.

దీంతో దహేగాం, భీమిని మండలాల 50 గ్రామాల ప్రజలకు కాగజ్ నగర్ పట్టణంతో రవాణా అనుసంధానం తెగిపోయిందన్నారు.

ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ? మంత్రి సీతక్క రాబోయే ఉపద్రవాన్ని ముందే ఊహించి దాదాపు పది సార్లు ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అయినా ఎటువంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదన్నారు. ఈ బ్రిడ్జి పునర్నిర్మాణంలో మిగిలిన పనులు తక్షణమే పూర్తి చేసి ఈ రెండు మండలాల ప్రజలకు రవాణా సౌకర్యం పునరుద్ధరించాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో గుట్కా గుట్టలు.. కోటి 21లక్షల 80 వేల విలువైన గుట్కా స్వాధీనం

-స్పెషల్ డ్రైవ్ దాడుల్లో నిషేధిత గుట్కా స్థావరాల గుట్టురట్టు..

-రెండో రోజు రూ 44.19 లక్షల విలువైన గుట్కా పట్టివేత..

ఆదిలాబాద్, జూన్ 24 :ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే గుట్కా మత్తు పదార్థాలను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించినా? ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో గుట్కా పాన్ మసాలా అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. జిల్లా ఎస్పీ గౌస్ అలం ఆధ్వర్యంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించగా 24 గంటల వ్యవధిలోనే గోడౌన్లలో గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన రూ. కోటి 21లక్షల 80 వేల విలువైన గుట్కా సంచులు లభ్యమయ్యాయి.

కర్ణాటక కేంద్రంగా అక్రమ రవాణా..

కర్ణాటకలో గుట్కా అమ్మకాలకు ప్రభుత్వం అనుమతి ఉండడంతో వ్యాపారులు సునాయాసంగా కోట్లు సంపాదించే లక్ష్యంతో లారీల కొద్దీ సరుకును ఆదిలాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్నారు. మహారాష్ట్రలోనూ ప్రభుత్వం గుట్కా పాన్ మసాలా మత్తు పదార్థాలను నిషేధించడంతో వ్యాపారులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గోడౌన్లను స్థావరాలుగా మలుచుకుని అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. పట్టణ కేంద్రాల నుండి పల్లెల వరకు గుట్కా ప్యాకెట్లను రవాణా చేస్తూ రెట్టింపు ధరతో విక్రయిస్తూ కోట్లు గడుస్తున్నట్టు ఎస్పీ తెలిపారు.

రెండో రోజు 44. 19 లక్షల విలువైన గుట్కా పట్టివేత..

జిల్లా ఎస్పీ గౌస్ అలం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు వెరువు దాడులు నిర్వహించారు. ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డైమండ్ ట్రాన్స్ పోర్ట్ గోడౌన్ లో అక్రమంగా నిలువ ఉంచిన రూ. 44.19 లక్షల విలువైన గుట్కా ప్యాకెట్లు పట్టుబడ్డాయి. తొలిరోజు ఆదివారం 77 లక్షల 60 వేల విలువైన గుట్కా సంచులు పట్టుపడగా, సోమవారం నల్ల 44.19 లక్షల విలువైన గుట్కా నిల్వలు మార్గాల్లో చేరవేస్తూ వ్యాపారం గుట్టురట్టు కావడం విశేషం. సాగిస్తున్నట్టు తేలింది. పట్టుబడ్డ గుట్కా ఆదిలాబాద్ జిల్లాతో పాటు పొరుగు ప్యాకెట్లలో కర్ణాటకలో 20 బ్రాండ్ల సరిహద్దున గల మహారాష్ట్రలోని పేరిట ఉత్పత్తి చేసి తెలంగాణ యావత్ మాల్, నాగపూర్, మహారాష్ట్రకు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. నిందితులు ఎన్.కె రహమతుల్లా, అర్బాజ్ ఖాన్, సైఫుల్ ఖాన్, షమియుల ఖాన్, పసివుల ఖాన్, సాజిదుల్లా ఖాన్ లను హరీష్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్టు ఎస్పీ తెలిపారు.

ఉత్తమ సేవలకు విశిష్ట పురస్కారం..20 మంది పోలీస్ అధికారులకు సేవా పతకాలు

ఆదిలాబాద్, జూన్ 24 : పోలీస్ శాఖలో క్రమశిక్షణ అంకితభావంతో ఉత్తమ సేవలందించిన 20 మంది పోలీస్ అధికారులకు రాష్ట్ర పోలీస్ శాఖ సేవా పతకాల కింద పురస్కారాలను అందజేయనుంది. విధినిర్వహణలో విశిష్ట సేవలు అందించిన 20 మంది పోలీసు అధికారుల జాబితాను ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ అలం ప్రకటించి వారిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలోఉత్తమ సేవలందించిన వారికి ప్రతి ఏటా సేవా పతకాలను ప్రధానం చేస్తుంది.

ఈ జాబితాలో ఒకరు ఉత్తమ సేవా పథకాన్ని అందుకోనుండగా 19 మంది సేవా పతకాల కింద ఎంపిక కావడం గమనార్హం.

ఉత్తమ సేవా పథకం కింద ఆదిలాబాద్ ఏఆర్ ఎస్ ఐ పి .యువరాజ్ ఎంపిక కాగా, సేవా పతకం కింద ఎంపికైన వారిలో 19 మంది ఉన్నారు. వీరిలోజి.వి. రమణ రెడ్డి, బోత్ ఎస్ ఐ, బి. శివరామ్ తాంసి ఎస్ఐ,ఎన్ .ముకుంద్ రావు, ఉట్నూర్ ఏఎస్ఐ, కె రమేష్ నేరడిగొండ ఏఎస్ఐ, కె భీంరావు ఇందర్వెల్లి ఏఎస్ఐ, ఆర్. ఆత్మారానీ, ఉమెన్ ఎస్సై ఆదిలాబాద్,ఆర్. బలీరామ్,గుడిహత్నూర్. ఆర్ .గణపతి భీంపూర్ ఏఎస్ఐ, వెంకటమ్మ, ఎ-టౌన్ మహిళా ఏ ఎస్ ఐ ,ఎం జయలక్ష్మి ఎఎ-టౌన్ మహిళా విభాగం ఏఎస్ఐ ఎన్ పోశెట్టి, ఆదిలాబాద్ ఏ ఆర్, బి సురేష్,ఎస్ లక్ష్మణ్ ఏ ఎస్ ఐ లు, కె గణపతి, తాప్సి హెడ్ కానిస్టేబుల్, కె వెంకట్ రావు, జైనథ్ హెడ్ కానిస్టేబుల్ రాజన్న, ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఆదిలాబాద్ ఎండి జాఫర్ ఉద్దీన్ జఫర్ ఉద్దీన్ ఆదిలాబాద్ ఏఆర్,షేక్ అమీర్, ఆదిలాబాద్ ఏ ఆర్. జె దేవిదాస్ ఇందర్వెల్లి పిసి,బి సురేష్ ఎ ఆర్ ఎస్ ఐ ఆదిలాబాద్ ఉన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు అవార్డుల పంట తీసుకొచ్చిన 20 మందిని ఆదివారం ఎస్పీ అభినందించారు.

ప్రైవేటు విద్యా సంస్థలలో 25 శాతం ఉచిత సీట్లు.. జీవోకు హైకోర్టు బ్రేక్

-జగన్ తీసుకొచ్చిన జీవో

-హైకోర్టు ను ఆశ్రయించిన ప్రైవేటు విద్యా సంస్థలు.

-విచారణ అనంతరం జీవో చెల్లదంటూ తీర్పు

అమరావతి, జూన్ 24 :విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలంటూ గత ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు గాను ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలన్న గత ప్రభుత్వ జీవోలపై దాఖలైన పిటిషన్లను విచారించిన హైకోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తొందరపాటు చర్యగా అభివర్ణించింది.

తూర్పుగోదావరి జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్, ఇస్మా సంయుక్తంగా వేసిన పిటిషన్లపై నేడు విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. రాష్ట్ర విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో వరిగణనలోకి తీసుకుని వ్యవహరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. పిటిషనర్ తరపున మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలు వినిపించారు.

చెంచు మహిళ ఈశ్వరమ్మ ఘటనలో కొత్త కోణం?

నాగర్ కర్నూల్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: చెంచు మహిళ ఈశ్వరమ్మ ఘటనలో కొత్త కోణం? వేలుగులోకి వచ్చింది. భూమి అమ్మడం లేదని 20 రోజుల క్రితం ఈశ్వరమ్మ మామ నాగన్నను హత్య చేసిన విషయం ఇవాళ వెలుగు చూసింది . చెంచుల భూముల పై కొంత మంది గ్రామస్థులు కన్నేశారు. ఈ నెల 3న ఈశ్వరమ్మ చిన్నమామ కాట్రాజు నాగన్న (56)కు చెందిన 2.5 ఎకరాల భూమిని బండి వెంకటేష్ ఎకరా రూ. 20 లక్షలు పలుకుతుండగా రూ. 4.5 లక్షల చొప్పున ఇవ్వాలని ఒత్తిడి చేశాడు. అందుకు నాగన్న ఒప్పుకోకపోవడంతో గ్రామ శివారులో అతడిని హత్య చేశారు. శవ పరీక్ష నిర్వహించకుండానే అంత్యక్రియలు చేశారు. భూతగాదా నేపథ్యంలో నాగన్నను హత్య చేసి ఉంటారనే ఆరోపణలు వస్తున్నాయి. చెంచుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి భూమిని దక్కించుకునేందుకు నాగన్న హత్య చేసేందుకు కూడా వెనకడలేదన్న అనుమానాలు వ్యక్తపుతున్నాయి. చెంచు మహిళ ఈశ్వరమ్మ భూమిని కౌలు తీసుకున్న వ్యక్తులు ఆమెపై పాశవికంగా దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే.నాగర్ కర్నూల్ ? కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో బాధితురాలు చెంచు మహిళ ఈశ్వరమ్మ, భర్త ఈదన్న తమ వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. ఆ భూమిలో వెంకటేశ్ ఫిల్టర్ ఇసుక తయారీ కేంద్రం పెట్టుకోగా తన దగ్గరే ఈదన్న, బాధితురాలు ఈశ్వరమ్మ పని చేసేవారు. ఈశ్వరమ్మ పనికి రావడంలేదని ఆమె మర్మంగాలపై కారం చల్లి, డీజిల్ పోసి నిప్పంటించి పాశవికంగా దాడి చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈశ్వరమ్మ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. నిమ్స్ లో ఈశ్వరమ్మను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. ఆమె కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ వైద్యులకు ఆదేశించారు

హైదరాబాద్‌లో తొలి అన్న క్యాంటీన్ ప్రారంభం

-మాదాపూర్ లో 100 ఫీట్ రోడ్డులో ఏర్పాటు

-సీబీఎన్ ఫోరం వ్యవస్థాపకుడు జెనెక్స్ అమర్ ఆధ్వర్యంలో

-పేద వారికి ఒక్కపూటైనా కడుపు నింపాలనేదే లక్ష్యమన్న అమర్

హైదరాబాద్, జూన్ 24 :తెలంగాణలో తొలి అన్న క్యాంటీన్ హైదరాబాద్ లో ప్రారంభమైంది. సీబీఎన్ ఫోరం వ్యవస్థాపకుడు జెనెక్స్ అమర్ ఈ క్యాంటీన్ ను ప్రారంభించారు. పేద వారికి కనీసం ఒక్క పూటైనా కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్ ను ప్రారంభించినట్లు అమర్ వివరించారు. ఐదు రూపాయలకే కడుపు నిండా తినే అవకాశం ఈ క్యాంటీన్ ద్వారా కలుగుతుందని చెప్పారు. ఇక్కడ భోజనం చేసే వారి ఆశీస్సులతో చంద్రబాబు నిండునూరేళ్లు ఆరోగ్యంగా ఉంటారని, ఉండాలని కోరుకుంటున్నట్లు అమర్ తెలిపారు. పేదోళ్ల ఆశీస్సులు, భగవంతుడి ఆశీర్వాదంతో చంద్రబాబు మరింత ఆరోగ్యంగా ప్రజా సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఈ అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు 500 మంది పేద వారి ఆకలి తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

హైదారాబాద్ లోని మాదాపూర్ లో 100 ఫీట్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ అన్న క్యాంటీన్ విషయం చంద్రబాబు దృష్టికి ఇంకా తీసుకెళ్లలేదని అమర్ చెప్పారు.

అదైర్య పడొద్దు ..! రాబోయే రోజులు మనవే- జగన్

అమరావతి, జూన్ 24 : వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సొంత నియోజకవర్గం పులివెందుల పర్యటన ముగిసింది. మూడు రోజులుగా పులివెందులలో ప్రజా దర్బార్ నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం తన పర్యటన ముగించుకుని సతీసమేతంగా బెంగళూరుకు వెళ్లారు. పులివెందులలో వైఎస్ జగన్ ను.. వైఎస్సార్ కడప జిల్లాతో పాటు కర్నూలు, అనంతపురం, చిత్తూరు.. చుట్టు పక్కల నుంచి పార్టీ శ్రేణులను కలిశారు. పార్టీ నాయకుల్ని, అభిమానుల్ని కలవడంతో పాటు వాళ్ల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు.. అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు సంకిరెడ్డి మృతదేహానికి జగన్ దంపతులు నివాళులర్పించారు. సంకిరెడ్డి కుటుంబాన్ని జగన్ ఓదార్చారు.

తన మూడు రోజుల పులివెందుల పర్యటనలో పార్టీ నాయకులతో ఎన్నికల ఓటమిపై సమీక్ష జరిపిన ఆయన.. అదైర్య పడొద్దని, రాబోయే రోజులు పార్టీదేనని, ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. మరోవైపు సొంత నియోజకవర్గంలో వైఎస్ జగన్ ను అడుగడుగునా సాదర స్వాగతం లభించింది. ఆయన్ని కలిసేందుకు కార్యకర్తలు, ప్రజలు పులివెందుల క్యాంప్ కార్యాలయానికి క్యూ కట్టారు.

ఎన్నికల ఫలితంతో సంబంధం లేకుండా మీ వెంటే ఉన్నామంటూ నియోజకవర్గం.. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ప్రజానీకం నినాదాలతో చాటి చెప్పింది.

కలెక్టరేట్‌లో రైతు ఆత్మహత్యాయత్నం..

-రైతును ఆసుపత్రికి తరలించిన పోలీస్ శాఖ..

వరంగల్, జూన్ 24 : జనగామ కలెక్టరేట్ కార్యాలయంలో రైతు పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన సోమవారం కలెక్టరేట్ లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... నిమ్మల నరసింగరావు (29) జనగామ మండలం వనరమడ్ల గ్రామానికి చెందిన యువరైతు కలెక్టరేట్ ప్రజావాణిలో తన భూమిని పట్టా చెయ్యాలని గతంలో పలుమార్లు ప్రజావాణిలో వినతి చేశారని.. అయినా అధికారులు పట్టించుకోలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.

ఈరోజు కూడా ప్రజావాణిలో తన భూమి పట్టా చేయాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని కలెక్టరేట్ కార్యాలయంపైకి ఎక్కి బ్యానర్ కట్టి మరీ రైతు పురుగుల మందు సేవించడంతో కలకలం రేపింది. దీంతో హుటాహుటిన పోలీసులు ఆ రైతును కిందకి దింపి చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఏది ఏమైనా ప్రతి ప్రజావాణిలో భూ ధరణి సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినా పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు పేర్కొన్నారు.

సింగరేణి గనులు అమ్మితే ఊరుకోం-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్, జూన్ 24 : సింగరేణి బొగ్గు గనులు అమ్ముతే ఊరుకోమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆర్థిక సామాజిక జీవనాడి సింగరేణి ఆరు జిల్లాల్లో విస్తరించి ఉందని అన్నారు. 133 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సంస్థను ప్రైవేట్ పరం చేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తొమ్మిదేళ్లలో కేసీఆర్ ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఏ ఒక్క బొగ్గు గనిని కూడా ప్రైవేట్ పరం కాకుండా కాపాడారన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, గంగుల అశోక్ పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో టాలీవుడ్ బృందం భేటి...

అమరావతి, జూన్ 24 :విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో తెలుగు సినీ నిర్మాతలు భేటీ అయ్యారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, రాష్ట్రంలో సినిమా రంగం అభివృద్ధికి, సినీ రంగం విస్తరణకు ఉన్న అవకాశాలపై చర్చ ప్రారంభమైంది. సినీ పరిశ్రమ ఇబ్బందులను పవన్ కళ్యాణ్ కు నివేదించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. సమావేశంలో నిర్మాతలు అల్లు అరవింద్, సి అశ్వినీదత్, ఏ.ఎం. రత్నం, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), దిల్ రాజు, బోగవల్లి ప్రసాద్, డి.వి.వి. దానయ్య , సుప్రియ, ఎన్.వి.ప్రసాద్, బన్నీ వాసు, నవీన్ ఎర్నేని, శ్రీ నాగవంశీ, టి.జి.విశ్వప్రసాద్, వంశీ కృష్ణ పాల్గొన్నారు.

రైతులకు 2లక్షల రుణమాఫీపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం

- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం, జూన్ 24 :(నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2లక్షల రుణమాఫి ప్రకటించడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావులకు, ఖమ్మం రైతుల పక్షాన, ప్రజల పక్షాన కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇచ్చిన మాట కాంగ్రెస్ నిలబెట్టుకుందన్నారు. ప్రభుత్వం. రూ. 2లక్షల వ్యవసాయ రుణాల మాఫీకి మంత్రి వర్గం ఆమోదం హర్షణీయమన్నారు. డిసెంబర్ 12-2018నుంచి డిసెంబర్ 9-2023లోపు తీసుకున్న 48లక్షల మంది రూ.31వేల కోట్ల రుణమాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వారన్నారు. ఆగస్టు 15రుణమాఫీ పూర్తిచేసేందుకు కసరత్తు చేస్తుందని మే 6-2022 నాటి వరంగల్ రైతు డిక్లరేషన్లో రుణమాఫీ హామీ ఇచ్చిన,నిలబెట్టుకున్నటు వంటి గొప్ప వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం ఎంతో సంతోషదాయకమని వారన్నారు. రైతు సంక్షేమం కోరుకునే పార్టీ అని,రైతు బాగు కోరుకునే పార్టీ కాంగ్రెస్ అన్నారు. రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.

ఎకో టూరిజం పేరుతో పర్యావరణాన్ని నాశనం చెయ్యొద్దు...

- అది భావి తరాలకు ముప్పు

- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హెచ్చరిక

హైదరాబాద్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); కొద్దిమంది ఆనందం కోసం ఏకో టూరిజం పేరుతో మిగిలిన అడవులను నాశనం చేయొద్దని , రాష్ట్ర ప్రభుత్వం అడవుల్లో ప్రకృతి పర్యాటకం అభివృద్ధి ఆలోచన తక్షణమే మానుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. ప్రకృతికి, వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తామని పర్యావరణ మంత్రి కొండా సురేఖ పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య, గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తదితరులు కౌన్సిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా జరిగిన అడవుల విధ్వంసంతో ప్రకృతి సమతుల్యత కోల్పోయి, జీవవైవిధ్యం దెబ్బతిని అనేక వాతావరణ సమస్యలు ఎదురవుతున్నా పట్టించుకోకుండా మరింత నష్టం చేసేలా ఎకో టూరిజానికి పూనుకోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఏకో టూరిజంతో పర్యావరణ విధ్వంసానికి కారణం కావద్దని వారు హెచ్చరించారు. టూరిజం పేరుతో అడవుల్లోకి ద్వారాలు తెరిస్తే ఆపడం ప్రభుత్వ తరం కాదన్నారు. అనేక ప్రభుత్వ వ్యవస్థలున్నా మైదాన ప్రాంతంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లాంటి వాటి కట్టడి మాటలకే పరిమితం అయ్యిందని , అలాంటిది ఎకో టూరిజం పేరుతో అడవుల్లో జరిగే నష్టాన్ని ఎలా ఆపుతారని వారు సూటిగా ప్రశ్నించారు. ప్రకృతి టూరిజంలో వ్యాపార దృక్పథం మాత్రమే కనిపిస్తుందని, భావితరాలను కాపాడాల్సిన ప్రభుత్వ బాధ్యత కనిపించడం లేదని విమర్శించారు. అడవుల రక్షణ - పర్యావరణ పరిరక్షణ అనేది భావితరాల మనుగడకు సంబంధించిన విషయం అన్న వాస్తవం ప్రభుత్వం మరువరాదని గుర్తు చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకున్నారని. కానీ పర్యావరణ రక్షణ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకోవడం సరికాదని వారు హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం ఎకో టూరిజం ఆలోచన మాని పర్యావరణ పరిరక్షణకు మరిన్ని పటిష్ట చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సచివాలయంలో మంత్రి నారా లోకేష్ బాధ్యతల స్వీకరణ

-మెగా డిఎస్సీ విధివిధానాల ఫైలుపై లోకేష్ తొలి సంతకం

-విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల అభినందనలు

అమరావతి జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సచివాలయంలో సోమవారం నిరాడంబరంగా బాధ్యతలు స్వీకరించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ సచివాలయంలోకి అడుగుపెట్టిన లోకేష్.. 4వ బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నంబర్ - 208 చాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. మెగా డీఎస్సీ విధివిధానాలకు సంబంధించిన ఫైలుపై లోకేష్ తొలిసంతకం చేసి, కేబినెట్ కు పంపారు. పలువురు విద్యార్థి, ఉపాధ్యాయ సంఘ నాయకులు లోకేష్ ను కలిసి అభినందనలతో ముంచెత్తారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, ఎస్.సవిత, టీజీ భరత్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, భాష్యం ప్రవీణ్, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కోఆర్డినేటర్ వేమూరి రవికుమార్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, ప్రధాన కార్యదర్శి రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం, మాజీ ఎమ్మెల్సీలు వైవీబీ రాజేంద్రప్రసాద్, ఏఎస్ రామకృష్ణ, బుద్ధా నాగ జగదీష్, అంగర రామ్మోహన్ రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నాగుల్ మీరా తదితరులు లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపారు.

ప్రభుత్వం యువత కు విద్యార్థులకు మంచి ప్రాధాన్యత

-టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్.

హైదరాబాద్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం యువత కు విద్యార్థులకు మంచి ప్రాధాన్యత ఇస్తుందని టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్..అన్నారు. ఇందిరా భవన్ లో ఆదివారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేనారెడ్డి అధ్యక్షతన జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ జరిగిన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.యువత సమస్యలపై శివసేనా రెడ్డి నాయకత్వం లో యువజన కాంగ్రెస్ పార్టీ రాజీ లేని పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో అనేక మంది యువ నాయకులు ఎంతో గొప్ప నాయకులుగా ఎదిగారని వివరించారు.

చంద్రబాబు క్యాబినెట్ నిర్ణయాలు ..

అమరావతి, జూన్ 24 :మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, ఏప్రిల్ నుంచి పింఛను రూ.4వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు చంద్రబాబు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డీఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం . దాదాపు మూడున్నర గంటల పాటు కొనసాగింది.. ఈ భేటీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను సమాచార శాఖ మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చేసిన ఐదు సంతకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డీఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు క్యాబినెట్ ముందుంచారు. జులై ఒకటి నుంచి ప్రక్రియను ప్రారంభించి డిసెంబర్ 10లోపు 16,347 పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళికను రూపొందించారు. దీనికి ఆమోదం తెలిపింది కేబినేట్ .

అలాగే పింఛన్ల పెంపు అంశంపైనా మంత్రివర్గంలో కీలకంగా చర్చించారు. దీని కింద ఇచ్చే మొత్తం రూ.3వేల నుంచి రూ.4లకు పెంచే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. జులై 1 నుంచి పెంచిన పింఛన్లను ఇంటి వద్దే అందజేయాలని నిర్ణయించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడునెలలకు కలిపి వచ్చే నెలలో ఒక్కొక్కరికి రూ.7వేల పింఛను అందనుంది. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది లబ్ధిదారులకు ఈ మొత్తాలను పంపిణీ చేయనున్నారు.

వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణకు ఆమోదం

వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గంజాయి నివారణకు హోంమంత్రి అనిత సారథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. హోం, రెవెన్యూ, హెల్త్, గిరిజన శాఖ మంత్రులతో ఉప సంఘం ఏర్పాటు చేయనున్నారు. గంజాయి నియంత్రణపై మంత్రుల కమిటీలో సభ్యుడిగా మంత్రి నారా లోకేశ్ ఉండనున్నారు. 6 శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేయాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం, మద్యం, ఆర్థిక అంశాలతో పాటు శాంతిభద్రతల అంశంపైనా శ్వేతపత్రాలు విడుదల చేయాలని నిర్ణయించారు. క్యాబినెట్ భేటీ అనంతరం రాజకీయ అంశాలపై మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు..

మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీకి మంత్రివర్గ ఆమోదం

ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుకు మంత్రివర్గ ఆమోదం

ఏప్రిల్ నుంచి వర్తించేలా రూ.4 వేల పెన్షన్ పెంపునకు క్యాబినెట్ ఆమోదం?

పెండింగ్ బకాయిలు కలిపి జులై 1న ఇంటివద్దే రూ.7 వేల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం

అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు మంత్రివర్గ ఆమోదం

రాష్ట్రంలో గంజాయి కట్టడికి హోంమంత్రి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ? సభ్యుడిగా నారా లోకేశ్

7 అంశాలపై శ్వేత పత్రాల విడుదలకు మంత్రివర్గ నిర్ణయం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, లా అండ్ ఆర్డర్, పోలవరం, అమరావతి, విద్యుత్,

పర్యావరణం, మద్యం అంశాలపై శ్వేతపత్రాల విడుదల

వైద్య ఆరోగ్య యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

పెన్షన్ల పథకానికి ఎన్టీఆర్ భరోసాగా పేరు మార్పు

కుల గణనతోనే బీసీల అభివృద్ధి

-బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కాజీపేట సత్యనారాయణ

హైదరాబాద్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);దేశ స్వాతంత్ర్య చరిత్రలో బీసీల కుల గణన చేయకపోవడం ఆశ్చర్యకరమైన విషయమని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కాజీపేట సత్యనారాయణ అన్నారు. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బిసిసి భవన్ లో కోఠి, హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. పదేండ్లకోసారి దేశంలో జనాభాను లెక్కిస్తున్నా.. అందులో దళితులు, ఆదివాసీల సంఖ్య పైన మాత్రమే స్పష్టమైన సమాచారాన్ని సేకరిస్తున్నారని, జనాభాలో ఓబీసీ తో పాటు ఏ ఏ కులాల వారు ఎంతమంది ఉన్నారన్న సమగ్ర సమాచారం సేకరించడం లేదని ఆయన విమర్శించారు. కుల గణనతో వెనుకబడిన మెజార్టీ ప్రజలకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయవచ్చని, జనాభాకు అనుగుణంగా విద్య, ఉద్యోగ, సామాజిక రంగాల్లో వెనుకబడిన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లభిస్తుంద న్నారు. ఇప్పటివరకు రిజర్వేషన్ ఫలాలు అందుకోలేని ఎన్నో వందల కులాలను వెలుగులోకి తీసుకువడంతో పాటు పేదలు, వెనుకబడిన వర్గాల వారికి స్వాంతన చేకూరుతుందని, సంక్షేమం పేరిట ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి పైసాకు లెక్క తేలి, పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని సూచించారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి కుల గణన చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కాజీపేట సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశ ముఖ్య అతిథి లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు మాట్లాడుతూ ప్రపంచంలో మన దేశంలో తప్ప చాలా దేశాల్లో అక్కడ నివసించే ప్రజల ఆర్థిక, సామాజిక, అభివృద్ధికి సంబంధించిన గణాంకాలను సేకరించడం సర్వసాధారణవ న్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం 1871 నుండి 1931 వరకు 7 సార్లు కుల గణన జరిగిందని స్వాతంత్ర్యా నంతరం ఆనాటి అధికార కాంగ్రెస్ పార్టీ జనాభా గణాంకాల నిర్వహణకు ఒక సంస్థను సెన్సస్ ను ఏర్పాటు చేసి కుల గుణనను తొక్కి పెట్టిందని తుమ్మనపల్లి అన్నారు. రాజకీయ పార్టీలకు ఈనాటి వరకు స్పష్టత లేదని ఇకనైనా అన్ని రాజకీయ పార్టీలు బిసిల కుల గణనకు మద్దతివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.బిసిల ఓట్లతో అగ్రవర్ణాలు రాజ్యాన్ని శాసిస్తున్నారని, బిసి ఒక్కటైతే సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు బీసీలే రాజ్యాధికారాన్ని శాసించ వచ్చని రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సూర్య నారాయణ అన్నారు. స్థానికి సంస్థలలో అన్ని బిసి స్థానాలే అయినా బిసిలలో ఐక్యత లేకపోవడం వల్ల అగ్రవర్ణాలు రాజ్యాధికారినిన చెలాయిస్తున్నారి వాపోయారు.బిసి అందరు ఒక్కటైతే రాజ్యాంగపరంగా పదవులు పొందవచ్చని, బిసిల కుల గణన చేస్తే పంద శాతం బిసిల అభివృద్ధి సాధ్యమౌతుందని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీనాయకుడు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్ అన్నారు. కుల గణన చేస్తే బిసి కులాలలో ఐకమత్యం వస్తుందని, తద్వారా సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. అగ్రవర్ణాల జనాభా లెక్కలున్నాయి కాని బిసి కులాల లెక్కలు లేవని కుల గణన కచ్చితంగా జరిగాలని శ్రీశైలం ఆయన డిమాండ్ చేశారు.బీసీ సంఘ నాయకుడు నీలాద్రి మాట్లాడుతూ చట్ట సభల్లో ఓబిసిలకు రిజర్వేషన్లు లేవని ఒక్కో కులానికి ఒక కార్పోరేషన్ ఇస్తే పేదరికం, నిరుద్యోగ సమస్య నిర్మూలించ వచ్చన్నారు. బిసిలలో వివిధ రకాల సాంప్రదాయాలున్నా యని దానికి అనుగుణంగా బీసీలకు ఒక్కతాటిపైకి తెచ్చి కలిసికట్టుగా పని చేయాలని ప్రముఖ రచయిత మధు నేలంటి సూచించారు. 44శాతం ఉన్న బిసి రిజర్వేషన్లు 22 శాతానికి తగ్గిపోయాయని దాంతో బీసీలు నష్ట పోత న్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ గణన ఉందని కాని దానిని బహిర్గతం చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం తమ స్వంత రాజకీయ అవసరాలకు వాడుకున్నారని మధు విమర్శించారు. బిసి తత్వంతో పోరాడితేనే బీసీల హక్కులు, రాజకీయంగా సీట్లు సాధించుకోవచ్చని ఆయన సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు బీసీలకే వచ్చే విధంగా బిసి సంఘాలు అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలని బిసి నాయకులు రాజేశ్ అన్నారు.రాజ్యాధికారంగా ఎదగడానికి వనరులు సమకూర్చాలని, హక్కులు, సమస్యల పరిష్కారం వైపు ద్రుష్టి సారించాలని బిసి నాయకులు ద్రోణాచార్య సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తూ తీర్మానాలు ఆమోదించారు. జనాభా ప్రాతిపధికన, దామాషా పద్ధతిలో 'కుల గణన' చేసి చట్టబద్ధత కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించాలి.స్థానిక సంస్థలలో రోహిణీ కమిటీ సిఫార్సులను అమలుచేయలని చేసిన తీర్మానాలను సమావేశంలో ఏక్రగీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో బిసిహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కాజీపేట సత్యనారాయణ, లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సూర్యనారాయణ, రచయిత మధు నేలంటి, తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం, నీలాద్రి, రాజేశ్, ద్రోణాచార్య, కిరణ్ కుమార్, వివిధ బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కామ్రేడ్ ఎంవీ ప్రసన్న, వసంతక్కల ఆశాయలను కొనసాగిద్దాం

-సీపీ రెడ్డి పార్టీ కేంద్ర అధికార ప్రతినిధి బుద్ధసత్యానారాయణ, నెకేరేకంటి చిట్టిబాబు

సూర్యాపేట జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బు,భక్తి,వీముక్తి,కోసం తమ ప్రాణాలనే తృణప్రాయంగా అర్పించి వారు నిర్మించినా గోదావరి లో ప్రతిఘటన ఉద్యమాలను ముందుకు వెళ్లాల్సిన బాధత్య సీపీఐ(యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ పై ఎంతైనా ఉన్నదని పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి బుద్ధసత్యానారాయణ అన్నారు, ఒక పక్క దళారి బుర్జువలు,పార్టీలు,స్వదేశీ, విదేషి,కార్పొరేట్ కంపెనీలు ,దేశంలో ఉన్న సహజ సంపదను దోసుకెళ్ళుతుంటే, దేశ పాలకులు,వారికోసం అదివిని,అడివి ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న విప్లవ కరులను,అమాయక ఆదివాసీలను, కాల్చి చంపుతున్నారు,ఇదేమిటని ప్రశ్నిస్తున్న హక్కుల కార్యకర్తలను జైలు లో బనీదిస్తున్నారు వీటికి వెతిరేకంగా ఐక్య విప్లవ ఉద్యమాలను నిర్మించాలన్నారు.సీపీ రెడ్డి పార్టీ నేత చిట్టిబాబు మాట్లాడుతూ ఎంవీ ప్రసాదన్న, వసంతక్క ను జనశక్తి నాయకుడు కూర రాజన్న చంపడం దుర్మార్గం,చంపి ఇరువై ఏండ్లు అవుతున్న ఇప్పటికీ వారి చావుకు కారణాలు చెప్పలేదు ఇప్పటికైనా జనశక్తి ఆత్మవిమర్శ చేసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కర్యక్రంలోచామ కూర నర్సయ్య,దాసరి శ్రీను,తదితరాలు పాల్గొన్నారు

కాంగ్రెస్ నేత శివసేన రెడ్డి సంచలన ఆరోపణలు

హైదరాబాద్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పత్రం లీకేజ్ చేసిన నిందితులను విచారిస్తే బీజేపీ నేతల బండారం బయటపడుతుందని చెప్పారు. బీజేపీ స్టేట్ ఆఫీస్ ముట్టడికి ఈరోజు(ఆదివారం) యూత్ కాంగ్రెస్ పిలిపు నిచ్చింది. దీంతో బీజేపీ ఆఫీసు ముట్టడికి వెళ్లిన శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు వారికి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో అక్కడ కొద్దిసేపటి వరకు ఘర్షణ వాతావరణం నెలకొంది. బీజేపీ ప్రభుత్వం విద్యార్థులకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం శివసేన రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...నీట్ లీకేజీలో 14 మంది కేంద్ర మంత్రుల ప్రమేయం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. వారి పిల్లల భవిష్యత్ కోసం నీట్ పేపర్ లీకేజ్ చేశారని విమర్శలు చేశారు. అసలు నిజాలు బయటపడితే.. కేంద్ర ప్రభుత్వం కుప్పకూలిందన్నారు. అందుకే నీట్ పరీక్ష రద్దు చేసేందుకు కేంద్రం వెనకడుతుందని చెప్పారు.నీట్ పేపర్ లీకేజికి నైతిక బాధ్యత వహించి..కేంద్ర విద్య శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 23లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం జలగటం ఆడుతుందని విమర్శించారు. పార్లమెంట్ ముట్టడికి సిద్ధమవుతామని అన్నారు. పార్లమెంట్లో నీట్ మీద ప్రశ్నిస్తామని పేర్కొన్నారు.

నీట్-యూజీ నిర్వహణలో అవకతవకలు.. సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు

న్యూఢిల్లీ జూన్ 24(ఎక్స్ ప్రెస్ న్యూస్);: మే 5న నిర్వహించిన మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్-యూజీ నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అధికారులు ఆదివారం తెలిపారు. పరీక్షలో జరిగిన అవకతవకలపై దర్యాప్తును ఏజెన్సీకి అప్పగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది.కేంద్ర విద్యాశాఖ సూచన మేరకు గుర్తు తెలియని వ్యక్తులపై సిబిఐ తాజాగా కేసు నమోదు చేసిందని అధికారులు తెలిపారు. దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు ఆ మెడికల్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ఆరోపించిన అవకతవకలపై దర్యాప్తు కోసం అనేక నగరాల్లో నిరసనలు చేస్తున్న విద్యార్థుల డిమాండ్లను మంత్రిత్వ శాఖ మన్నించాల్సి వచ్చిందని వారు చెప్పారు.“మే 5న నిర్వహించిన నీట్-యూజీలో కొన్ని అక్రమాలు, మోసాలు, వంచన , అక్రమాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి” అని విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. “పరీక్షా ప్రక్రియ నిర్వహణలో పారదర్శకత కోసం, సమగ్ర దర్యాప్తు కోసం? ఈ అంశాన్ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ)కి అప్పగించాలని సమీక్ష తర్వాత నిర్ణయించారు” అని ఆ అధికారి తెలిపారు.

ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం కోరుకున్న గొప్ప నేత శ్యాం ప్రసాద్ ముఖర్జీ

హైదరాబాద్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఊ; భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం, లో ఆదివారం జనసంఘ్(పూర్వ బిజెపి)వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని కోరుకున్నారని తెలిపారు. మోదీ ప్రభుత్వం పచ్చాక ఆర్టికల్ 370 డి రద్దు చేశారని గుర్తుచేశారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను మోదీ ప్రభుత్వం కొనసాగిస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ సదర్భంగా బిజెపి రాష్ట్ర (సంస్థ గత) ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ బిజెపి తమిళనాడు రాష్ట్ర సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, డాక్టర్ విజయ రామారావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ తోపాటు రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆహ్వానము

చంద్రబాబు X.O

అనంత భావజాలికుడు

పుస్తక పరిచయం

వేదిక: ప్రెస్ క్లబ్, సోమాజిగూడ, హైదరాబాద్

తేది: 30-6-24 (ఆదివారం)

సమయం: ఉదయం 11 గంటలకు

సభాధ్యక్షత: డాక్టర్ రామరాజు శ్రీనివాస రావు

చైర్మన్, రామరాజు ఫౌండేషన్, గుంటూరు

ముఖ్య అతిథి: డాక్టర్ వెలమాటి రామనాథ్ గారు,

మాజీ చైర్మన్, ఎపి రేరా

విశిష్ట అతిథులు: శ్రీ గుమ్మడి గోపాలకృష్ణ గారు

పూర్వ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ

శ్రీ ఓలేటి పార్వతీశం గారు, ప్రముఖ సాహితీవేత్త

ప్రత్యేక ఆహ్వానితులు: శ్రీ మిక్కిలినేని శ్రీ

కాంగ్రెస్ ది రైతు పక్షపాత ప్రభుత్వం

– రైతు రుణమాఫీపై హర్షం

– జిల్లా కాంగ్రెస్ నేత బమ్మిడి శ్రీనివాస్ యాదవ్

ఖమ్మం, జూన్ 24 :(నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ ది రైతు పక్షపాత ప్రభుత్వమని రైతులకు కళ్ళలో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ కి క్యాబినెట్ ఆమోదం తెలపడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సందర్భంగా కాంగ్రెస్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2004లో కరీంనగర్లో సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని అడ్డంకులు వచ్చిన 60ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం జరిగిందనీ గుర్తు చేశారు. 2022డిసెంబర్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా అన్నిటిని అధిగమించి 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం గొప్ప శుభపరిమాణం అని తెలిపారు. దీంతో రైతుల కళ్ళల్లో వెలుగులు నింపడమే కాకుండా వ్యవసాయం అంటే దండగ కాదు పండగ అని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపిస్తుందని కొనియాడారు. ప్రభుత్వం ఏర్పడిన అనతికాలం లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్సే అని తెలంగాణలో మరోమారు రుజువైందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుదుటపడక పోయినా రైతు కళ్ళల్లో ఆనందం నింపాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2లక్షల రూపాయల రైతు రుణమాఫీకి నడుం బిగించిందని తెలిపారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో రైతులకు అనేక మాయమాటలు చెప్పి మోసం చేసిందని రెండుసార్లు అధికారంలోకి వచ్చి విడతల వారీగా అసంపూర్తిగా రుణమాఫీ చేసి రైతులను నయవంచనకు గురిచేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం హర్షించదగిన విషయమని అన్నారు. యావత్ తెలంగాణ రైతాంగం పక్షాన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆధ్మాత్మిక చైతన్యానికి భక్తి,జ్ఞాన ముద్ర.. ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైక్య వేదిక..

యాదగిరి గుట్ట జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:జ్ఞాన చైతన్య ప్రతీకైన శ్రీలక్ష్మీ హయగ్రీవస్వామి బ్రహ్మోత్సవాల శుభసందర్భంలో ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైక్య వేదిక లోగోను ఆవిష్కరించారు యాదగిరి గుట్ట ప్రధానార్చకులు నల్లంతీగల్ లక్ష్మీనరసింహాచార్యులు. సనాతన సంస్కృతి పరిరక్షణ, ధర్మ ప్రచారం కోసం సత్ సంకల్పంతో ఏర్పాటైన ఈ సంస్థ సమాజాన్ని ఆధ్మాత్మిక వైపు నడిపిస్తుందని అనుగ్రహించారు. నల్లంతీగల్ లక్ష్మీనరసింహాచార్యులు వారి గౌరవాధ్యక్షతన సనాతన ధర్మ పరిరక్షణ, సకల జనులకు ఆధ్మాత్మిక చైతన్యం అందించేందుకు ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైక్య వేదిక కృషి చేస్తుందన్నారు ఆ సంస్థ అధ్యక్షులు తోమాల కొండస్వామి. ప్రధానార్చకులు నల్లం తీగల్ లక్ష్మీనరసింహాచార్యులను సగౌరవంగా సత్కరించారు. సనాతన ధర్మ,సంప్రదాయ పరిరక్షణే సంకల్పంగా సమిష్టి కృషి తో ముందుకు సాగుతామని చెప్పారు ధార్మిక చాత్తద శ్రీ వైష్ణవ సమైక్య వేదిక సభ్యులు. సంస్థ అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త తోమాల కొండస్వామి రూపొందించిన ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైక్య వేదిక లోగో విశిష్టతను వివరించారు ప్రధానార్చకులు నల్లంతీగల్ లక్ష్మీనరసింహాచార్యులు.ఇందులో ప్రధాన కార్యదర్శి టి. వెంకట రమణ, ఉపాధ్యక్షులు టి. కేశవ్ కుమార్, సాంప్రదాయ కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, కోశాధికారి టి. వేణు, కార్యవర్గ సభ్యులు ధర్మపురి విజయలక్ష్మి, రామాయణం అచ్యుత్ స్వామి, గార్ల రవి, తదితరులు పాల్గొని స్వామి అనుగ్రహ భాషణం పొందారు.

అంతర్జాతీయ గుర్తింపు దిశగా మంజీర వన్య ప్రాణుల అభయారణ్య కేంద్రం

–జీవవైవిధ్యం కలిగిన చిత్తడి నేలగా గుర్తింపు.
–మంజీరా వన్యప్రాణుల అభయారణ్య కేంద్రం నీటిలో, భూమిలో నివసించే పశుపక్షాదులకు,జంతువులకు ఉత్తమమైన ప్రదేశం .
–జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి, జూన్ 24:(నేటినిజం ప్రతినిధి):స్థానిక సంగారెడ్డి జిల్లాలో ఉన్న మంజీరా వన్యప్రాణుల అభయారణ్య.కేంద్రానికి అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నావని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.

సోమవారం స్థానిక సంగారెడ్డి జిల్లాలో ఉన్న మంజీర వన్యప్రాణుల కేంద్రమును శ్రీధర్ రావు, డి ఎఫ్ ఓ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఈ ఎఫ్ ఎస్ ఢ టీ వాణీ ప్రసాద్ , జాయింట్ సెక్రటరీ ప్రశాత్ జి , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , ఈ టి ఆర్ ఐ శాస్త్రవేత్తలు, పక్షుల పరిశీలకులు, మంజీర వైల్డ్ లైఫ్ శాంక్చురీని సందర్శించారు .

మంజీరా నుండి సింగూర్ డ్యాం వరకు మంజీరా రివర్‌లో మొత్తం 20 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉందని , ఈ నీటి ప్రదేశంలో తొమ్మిది ద్వీపాలు ఉన్నాయి, ఇవి పడవ ద్వారా తప్ప ,ఇతర మార్గాల ద్వారా చేరుకో లేమని తెలిపారు . అక్కడ పెద్ద జంతుజాలానికి నివాసంగా ఆప్రాంతం ఉందన్నారు . అభయారణ్యం సరిహద్దు నుండి 1000మీటర్ల వరకు ఎకోసెన్సిటివ్ జోన్ నోటిఫై చేయబడిందని అన్నారు , మంజీర వైల్డ్ లైఫ్ శాంక్చురీలో జీవవైవిధ్యం ఉండడం వల్ల రానీసర్ సైట్‌గా ప్రకటించే అవకాశాన్ని అంచనా వేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు , శ్రీరామరెడ్డి ఈ అభయారణ్యంలో లభ్యమయ్యే జంతుజాలం ??యొక్క వైవిధ్యాన్ని వివరించారు.

ఈ అభయారణ్యంలో దాదాపు 303 రకాల పక్షులు తమ నివాసాలను కలిగి ఉన్నాయనీ, వాటిలో 117 కంటే ఎక్కువ జాతులు వలస వచ్చినవి. ఈ సరస్సులోని ప్రతి ఏవియన్ జంతుజాలం ??యొక్క వైవిధ్యం మరియు సంఖ్యలు భారతదేశంలోని ఇతర రామ్‌సర్ సైట్‌ల కంటే చాలా ఎక్కువ. జంతుజాలం ??కాకుండా 14 జాతుల ఉభయచరాలు, 57 జాతుల చేపలు, 32 రకాల సీతాకోకచిలుకలు, 25 అకశేరుకాలు, 25 ఆర్కినిడ్‌లు, 28 ఓడోనేట్స్ మరియు 31 సరీసృపాలు ఈ అభయారణ్యంలో నివసిస్తాయి, ఇది రాంసర్ కింద జాబితా చేయడానికి ఈ అభయారణ్యం ఖచ్చితంగా అర్హత పొందుతుందనీ పర్యటన బృందానికి కలెక్టర్ వివరించారు.

రామ్‌సర్ కింద మంజీరా వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని సిఫార్సు చేయడం పట్ల సందర్శకుల తాకిడి పెరిగి మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రివర్స్ తీస్తుండగా కుంటలోకి దూసుళ్లిన కారు.. ఒకరి మృతి

నిజామాబాద్, జూన్ 24 :: వరద కాలువపై కారు రివర్స్ తీస్తుండగా అదుపుతప్పి పక్కనున్న కుంటలోకి జారిపోయింది. ఈ ఘటనలో ఓ రైతు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడిగెల్ గ్రామానికి చెందిన రైతు గాదేపల్లి రమేశ్ (55)కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రమేశ్‌కు పోచంపల్లి గ్రామ శివారులో పొలం ఉంది. అయితే, అక్కడి బందరాయి వాగు మత్తడిలో మోటారు దించేందుకు ఆయన సోమవారం తన కారులో వెళ్లాడు. వరద కాలువపై కారు నిలిపి తన పని పూర్తి చేసుకున్నాడు.తిరిగి వస్తుండగా కారు రివర్స్ చేసే క్రమంలో అదుపు తప్పి పక్కనే ఉన్న కుంటలోకి దూసుకెళ్లింది. దీంతో కారుతో సహా ఆయన నీట మునిగిపోయాడు. అక్కడున్న వారు 100కు కాల్ చేయగా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. మత్స్యకారుల సహాయంతో కారును బయటకు వెలికి తీసి చూడగా రమేశ్ చనిపోయి కనిపించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. రమేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

జూన్ 24న ఏపీ క్యాబినెట్ తొలి సమావేశం

అమరావతి జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈ నెల 24వ తేదీన ఏపీ కేబినెట్ తొలి సమావేశం జరుగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు తొలి కెబినెట్ సమావేశాన్ని ఎన్డీఏ ప్రభుత్వం నిర్వహించనుంది. ఏపీలో కొత్త ప్రభుత్వం పాలన ప్రారంభించిన నేపథ్యంలో, క్యాబినెట్ తొలిసారిగా సమావేశం కానుంది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రాధాన్యతలపై సీఎం చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు దిశానిర్దేశం చేయనున్నారు. హామీల అమలు, రాజధాని, పోలవరం నిర్మాణాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. మొత్తం 8 శాఖలపై శ్వేతపత్రాల విడుదలకు ఈ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ఏపీకున్న అప్పులపై కొత్త ప్రభుత్వం ప్రాథమిక సమాచారం తెప్పించుకుంది. రూ.14 లక్షల కోట్లపైగా ఏపీకి అప్పుల భారం ఉందని ప్రభుత్వానికి సమాచారం వచ్చింది. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి వ్యవహారాలపై విచారణ చేపట్టే అంశంపై కేబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

జూన్ 24న ఏపీ క్యాబినెట్ తొలి సమావేశం

అమరావతి జూన్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈ నెల 24వ తేదీన ఏపీ కేబినెట్ తొలి సమావేశం జరుగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు తొలి కెబినెట్ సమావేశాన్ని ఎన్డీఏ ప్రభుత్వం నిర్వహించనుంది. ఏపీలో కొత్త ప్రభుత్వం పాలన ప్రారంభించిన నేపథ్యంలో, క్యాబినెట్ తొలిసారిగా సమావేశం కానుంది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రాధాన్యతలపై సీఎం చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు దిశానిర్దేశం చేయనున్నారు. హామీల అమలు, రాజధాని, పోలవరం నిర్మాణాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. మొత్తం 8 శాఖలపై శ్వేతపత్రాల విడుదలకు ఈ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ఏపీకున్న అప్పులపై కొత్త ప్రభుత్వం ప్రాథమిక సమాచారం తెప్పించుకుంది. రూ.14 లక్షల కోట్లపైగా ఏపీకి అప్పుల భారం ఉందని ప్రభుత్వానికి సమాచారం వచ్చింది. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి వ్యవహారాలపై విచారణ చేపట్టే అంశంపై కేబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో బీఆర్ఎస్ పార్టీ

హైదరాబాద్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుకున్న సంగతి తెలిసిందే. ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం.ఇప్పటికే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి మూడు నెలలు పూర్తికావొస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయ నిపుణులతో బీఆర్ఎస్ పార్టీ చర్చించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్ పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని నిబంధన ఉన్నది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈనెల 27వ తేదీన హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపైన విచారణ ఉన్నది. హైకోర్టు వెంటనే న్యాయ ప్రకారం నిర్ణయం తీసుకొని? దానం నాగేందర్ పైన అనర్హత వేటు వేయకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లేలా నిర్ణయం తీసుకుంది బీఆర్ఎస్ పార్టీ. దానం నాగేందర్‌తో పాటు ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒకేసారి సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

బిజేవైఎం నాయకులపై దాడులను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

–నిరుద్యోగ యువతకోసం పోరాటం చేస్తున్న బిజెపి యువ మోర్చా నాయకులను అడ్డుకోవడం సిగ్గుచేటు
–బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్

శంషాబాద్ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఎఉఖూఅ ముందు ధర్నా సందర్భంగా బిజేవైఎం నాయకులపై ప్రభుత్వ చేసిన దాడులను వ్యతిరేకిస్తూ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం బిజేవైఎం నాయకులు వంశీ యాదవ్ మరియు బుక్క ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ళ మహేందర్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్న బీజేవైఎం నాయకులు పైన దాడులను ఖండించడం జరిగింది. ఎన్నికల్లో కాంగ్రెస్ మరియు రేవంత్ రెడ్డి ఏవైతే హామీలు ఇచ్చారో ఆ హామీలను తక్షణమే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఇదే స్థాయిలో ఉద్యమాలను నిర్వహిస్తామని పేర్కొనడం జరిగింది. గత ఎఖీూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు చేసిందేమీ లేదు అదే ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తునారు అన్ని దీనికి ప్రాయశ్చిత్తంగా తెలంగాణ ప్రజలు త్వరలో బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా పేర్కొనడం జరిగింది. 1. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని,2. గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని,3. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని,4. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్స్ చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా ఉప అధ్యక్షులు శ్రీను యాదవ్, సిద్దు, ప్రదీప్, నర్సింగ్, ఓ నర్సింగ్, సాయి, చుక్క ప్రకాష్, ప్రశాంత్, సురేష్, చిన్న, స్వామి, మహేష్, ఆనంద్, వీరేందర్, శ్రీను నాయక్, రాహుల్, శివ, క్యామా శ్రీకాంత్, హరీష్, వినేయ్ కుమార్, మల్లికార్జున్, ప్రవణ్, పవన్, వరుణ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

ఫస్ట్ హీరోయిన్‌తో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్..

అమరావతి, జూన్ 24 :పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన తొలి సినిమా 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి'. నాగార్జున మేనకోడలు సుప్రియ కూడా ఈ సినిమాతోనే ఇండస్ట్రీకి హీరోయిన్‌గా పరిచయమైంది. అయితే మొదటి సినిమా తర్వాత సుప్రియ సినిమాల నుంచి తప్పుకుంది. అన్నపూర్ణ స్టూడియో బాధ్యతలు చూసుకుంటూ.. నిర్మాతగా ఎన్నో చిత్రాలను నిర్మించారు.ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించింది. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. కాగా, ఈరోజు (సోమవారం) విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో టాలీవుడ్ నిర్మాతలు సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో సుప్రియ కూడా పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలిచి డిప్యూటీ సీఎం అయినందుకు పవన్ కల్యాణ్‌కు సుప్రియ అభినందనలు తెలిపారు. ఆ తర్వాత పవన్‌తో కలిసి ఫోటోలు దిగింది. ఇప్పుడు ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

కల్తీసారా దుర్ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోంది

– కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా లేఖ

న్యూ ఢిల్లీ జూన్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తమిళనాడులో ఇటీవల పెద్ద సంఖ్యలో ప్రజల మరణాలకు దారితీసిన కల్తీసారా దుర్ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నిస్తూ బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాశారు. తమిళనాడు కల్తీసారా దుర్ఘటన పూర్తిగా మానవ తప్పిదం వల్ల జరిగిన విషాదమని ఖర్గేకు రాసిన లేఖలో నడ్డా పేర్కొన్నారు. డిఎంకె సారథ్యంలోని అధికార ఇండియా కూటమికి, కల్తీసారా మాఫియాకు మధ్య బలమైన సంబంధాలు లేకుండా ఉండి ఉంటే 56 మంది ప్రాణాలు కాపాడి ఉండవచ్చని నడ్డా తెలిపారు.తమిళనాడులో ఇటీవల జరిగిన కల్తీసారా దుర్ఘటనలో 56 మంది ప్రాణాలు కోల్పోగా 159 మంది ఆగసుపత్రి పాలయ్యారు. కొన్ని అంశాల విషయంలో తాము పార్టీలకతీతంగా వ్యవహరించాలని, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల భద్రత, సంక్షేమం కూడా అందులో ఒకటని ఆయన అన్నారు. ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించేలా తమిళనాడులోని డిఎంకె సారథ్యంలోని ఇండియా కూటమి ప్రభుత్వంఐ ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి ఎస్ ముత్తుసామిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని ఖర్గేను నడ్డా కోరారు. మృతుల కుటుంబాలకు ఇచ్చే నష్టపరిహారాన్ని కూడా పెంచి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లిన ఎంపీ అప్పలనాయుడు..

అమరావతి, జూన్ 24 :తెలుగుదేశం పార్టీకి చెందిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు టీడీపీపై తన అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నాడు. తనకు టికెట్ ఇచ్చి ఎంపీగా గెలిపించిన టీడీపీ గుర్తు సైకిల్ పైనే పార్లమెంట్ కు వెళ్లారు. సోమవారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడం, ఎంపీల ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఎంపీ అప్పల నాయుడు కుటుంబంతో కలిసి ఢిల్లీకి వెళ్లారు.

ప్రభుత్వం తనకు కేటాయించిన అతిథిగృహంలో ఫ్యామిలీతో కలిసి బస చేశారు. సోమవారం మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం ఉండడంతో ఉదయమే ఆయన సైకిల్ పై పార్లమెంట్ కు బయలుదేరి వెళ్లారు. తొలుత తన తల్లికి పాదాభివందనం చేసి, కుటుంబ సభ్యులతో కలిసి ఫొటోలు దిగారు. ఎంపీ అప్పల నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన పలువురు టీడీపీ నేతలు ఢిల్లీకి వెళ్లారు. సైకిల్ పై పార్లమెంట్ కు బయలుదేరిన ఎంపీ అప్పల నాయుడును ఇతర వాహనాల్లో వారంతా అనుసరించారు.

ప్రజావాణి, దరఖాస్తులను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి...

–కలెక్టరేట్‌లో శానిటేషన్, కార్యాలయాల నిర్వహణ బాగుండాలి.
–ప్రజావాణిలో 75 అర్జీలు.
–జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి జూన్ 24(నేటి నిజం ప్రతినిది):ప్రజావాణి, కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు ఆదేశించారుసోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 75 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి లో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

కలెక్టరేట్ లో , పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిర్వహణ చేయాలనీ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రభుత్వ కార్యాలయ లలో ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంలో 75 అర్జీలకు గాను ధరణి, రెవిన్యూ శాఖ కు సంబంధించినవి, 40, రాగా, పెన్షన్ , పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ, ఇతర శాఖలకు సంబంధించినవి 35 వచ్చాయని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు, చంద్రశేఖర్జి, మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి, సంబంధిత జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజును ఆశీర్వదించిన వేద పండితులు

ఖమ్మం, జూన్ 24 :(నేటినిజం ప్రతినిధి): పుణ్య దంపతులు వద్దిరాజు రవిచంద్ర–విజయలక్ష్మీలను వరంగల్ పద్మాక్షమ్మ ఆలయ వేదపండితులు ఆశీర్వదించారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో వేదపండితులు పాలకుర్తి దేవీప్రసాద్, మోతె సాయికృష్ణ, షణ్ముఖ అవధాని సోమవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలిశారు. ఈ సందర్భంగా వారు రవిచంద్ర–విజయలక్ష్మీ దంపతులకు తమ ఆశీర్వచనాలు పలికారు.

మళ్లీ పట్టాలెక్కిన జన్మభూమి ఎక్స్‌ప్రెస్.. వెల్లడించిన దక్షిణ మధ్య రైల్వే

న్యూఢిల్లీ, జూన్ 24 : తెలుగు ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే తీపికబురు చెప్పింది. విశాఖపట్నం–లింగంపల్లి (12805), లింగంపల్లి–విశాఖపట్నం (12806) మధ్య జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించింది. విజయవాడ డివిజన్‌లో ఆధునికీకరణ పనుల నేపథ్యంలో రైలును దక్షిణ మధ్య రైల్వే అధికారులు రైలును తాత్కాలికంగా రద్దు చేశారు. నిడదవోలు–కడియం సెక్షన్ మధ్య ఆధునికీకరణ పనులు నేపథ్యంలో జూన్ 23 నుంచి ఆగస్టు 11 వరకు జన్మభూమి, సింహాద్రి, రత్నాచల్ తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసిన విషయం విధితమే.

అయితే, ఈ నిర్ణయంపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేయగా.. స్పందించిన అధికారులు రైలును పునరుద్ధరించాలని నిర్ణయించారు. జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 నుంచి మళ్లీ యథావిధిగా నడిపించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది.

ఆహ్వానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

హైదరాబాద్

ప్రముఖ కవి డా॥ ఎన్. గోపి అమృతోత్సవ సందర్భంగా

డా॥ ఎన్. గోపి రచించిన 75 కవితల సంపుటి

'రేపటి మైదానం' ఆవిష్కరణ - అంకితోత్సవం

తేది: మంగళవారం 25 జూన్, 2024, సాయంత్రం 6 గంటలకు

తెలుగు విశ్వవిద్యాలయం, ఎన్‌టిఆర్ ఆడిటోరియం, పబ్లిక్ గార్డెన్స్, నాంపల్లి, హైదరాబాద్

ముఖ్యఅతిథి-ఆవిష్కర్త : డా॥ కె. శ్రీనివాస్, ఎడిటర్, ఆంధ్రజ్యోతి

సభాధ్యక్షులు : డా॥ వోలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీవేత్త

కృతి స్వీకర్త : ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, సుప్రసిద్ధ విమర్శకులు

విశిష్ట అతిథులు : ఆచార్య సూర్యా ధనంజయ, పూర్వ అధ్యక్షులు, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం

డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ప్రముఖ కవి, పలుశోధకులు

డా॥ ఎస్. రఘు, ప్రముఖ విమర్శకుడు, కవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం

గౌరవ అతిథులు : శ్రీ వంగల హర్షవర్ధన్, ప్రముఖ రచయిత, పూర్వ జాయింట్ కమీషనర్ (సి.టి.)

డా॥ ఎస్. జతిన్ కుమార్, ప్రముఖ రచయిత, ఆర్థోపెడిక్స్ సర్జన్

ఆత్మీయ అతిథి : శ్రీ కుడికాల వంశీధర్, ప్రముఖ కవి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

గ్రంథ సమాలోచనం : శ్రీ పుప్పాల శ్రీరామ్, ప్రముఖ కవి, విమర్శకులు

సభానిర్వహణ : డా॥ జె. నీరజ, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, సీటీ కళాశాల

డా॥ ఆర్. ప్రభాకరరావు, I.P.S. (Retd.) అధ్యక్షులు

మద్దాళి రఘురామ్ కార్యదర్శి

డంప్ యార్డ్‌ను తొలగించండి.. కోతి రాంపూర్ ప్రజలను కాపాడండి...

-రాంపూర్ లోని భూములను కాపాడండి. అక్రమ భూ రిజిస్ట్రేషన్ లపై చర్యలు తీసుకోండి..

-ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తో కోతి రాంపూర్ వాసులు...

కరీంనగర్, జూన్ 24 : (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ లోని బైపాస్ రోడ్లో ఉన్న డంపు యార్డును శాశ్వతముగా తొలగించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు కోతి రాంపూర్ వాసులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు సమస్యను విన్నవించి, డంపు యార్డు తో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని న్యాయం చేసి , కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ప్రధానంగా నగరపాలక సంస్థలోనీ దాదాపు 60 డివిజన్లకు సంబంధించిన చెత్తను ఇక్కడి ప్రాంతానికితరలిస్తున్నారని, జంతు వ్యర్థాలను , కళేబరాలను విచ్చలవిడిగా ఇక్కడి ప్రాంతంలో పారవేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా డంపు యార్డు చుట్టూ విస్తరించి ఉన్న పలు వాడలు, కోతి రాంపూర్ ప్రజానీకం దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పూర్తిగా ఇక్కడి ప్రాంతాలు తీవ్ర దుర్గంధభరితంగామారుతున్నాయన్నారు. డంపు యార్డ్ చెత్త చెదారం, జంతు కళేబరాలు, హాస్పిటల్ వ్యర్థాల వల్ల స్థానిక ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, చెత్తాచెదారాన్ని కాల్చిన పొగ వల్ల ఇక్కడి ప్రజలకు శ్వాస కోస సమస్యలతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. . ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలో వేస్తున్న జంతు కళేబరాల వల్ల భరించలేని దుర్వాసన వస్తుందని, జంతు కళేబరాలను విచ్చలవిడిగా వేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు అలాగే రాంపూర్ పరిధిలో విలువైన భూములు కబ్జాకు గురవుతున్నాయని, అధికార బలంతో తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించి, సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి 9వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ ఫిర్యాదు చేశారు. తొమ్మిదో డివిజన్లో జరుగుతున్న అక్రమ భూ దందాలపై, రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరపాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కిన బీజేవైఎం... ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..

-నిరుద్యోగుల విషయంలో నాటి బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదు..

-బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ ..

కరీంనగర్, జూన్ 24 : (నేటినిజం ప్రతినిధి) నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ నగరంలోని తెలంగాణ చౌక్ లో ఆందోళన చేపట్టింది. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ సర్కార్ అవలంబిస్తున్న వైఖరిని నిర్వహిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పట్ల ముసలి కన్నీరు కార్చిందని, నిరుద్యోగులకు చేయూత నిస్తామని నేడు మొండి చేయి ఇచ్చిందని ఆయన విమర్శించారు. నిరుద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. గత పది ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని, అందుకే ఆ ప్రభుత్వానికి నిరుద్యోగులు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలకు గడిచిన నిరుద్యోగుల ఏ ఒక్క సమస్యలను పరిష్కరించ లేదని, నిరుద్యోగులకు ప్రతినెల అందిస్తామన్న భృతి నేటికీ ఇవ్వలేకపోయిందన్నారు. లోగడ రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదన్నారు. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రధానంగా

గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని,

25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నీ నిర్వహించాలని, జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గల వెత్తిన బీజేవైఎం నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం దాడి చేయించడం అమానుషమని, దీన్ని బీజేవైఎం జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశి, ఉపాధ్యక్షులు గుండరాపు సంపత్, అజయ్,తోట సాయి, అనిల్, ఇసపెల్లి మహేష్, ముత్చునూరు హరీష్ ,ఎడ్ల ప్రసన్న,శివ రెడ్డి, నాగసముద్రాల ప్రవీణ్, మునిగంటి కుమార్, ఉప్పరాపెల్లి శ్రీనివాస్ , పొన్నాల రాము,కుకట్ల రమేష్, శ్రీమంతుల అక్షయ్, సతీష్,వినయ్,ఎడ్ల సాగర్ ,వెంకటేష్,కిరణ్,సాయి చందు,ప్రవీణ్,అరవింద్,భారత్,నరేష్, శ్రీనివాస్ నాయక్,తణుకు సాయి,వెంకటేష్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు..

అంతర్జాతీయ ప్రయాణం కోసం ఉత్తమ క్రెడిట్ కార్డ్‌లు

హైదరాబాద్, జూన్ 24 : "తమ అంతర్జాతీయ ప్రయాణ ఖర్చులపై ఆదా చేయడానికి, సాధారణంగా వినియోగదారులు తక్కువ ఫారెక్స్ మార్క్-అప్ ఛార్జీలు కలిగిన క్రెడిట్ కార్డ్ ల కోసం చూస్తారు. అయితే, అంతర్జాతీయ యాత్రికులు క్రెడిట్ కార్డ్‌ని తమ ప్రయోజనం కోసం ఉపయోగించుకోవటానికి అనేక ఇతర మార్గాలు కూడా ఉన్నాయి. కాంప్లిమెంటరీ ఇంటర్నేషనల్ లాంజ్ యాక్సెస్, అంతర్జాతీయంగా చేసే వినియోగం పై వేగవంతమైన రివార్డ్‌లు, ఎయిర్‌పోర్ట్ లాంజ్ సేవ మొదలైన ప్రయోజనాలు కూడా వినియోగదారులు గణనీయమైన మొత్తాన్ని ఆదా చేయడంలో సహాయపడతాయి. ఇటువంటి ప్రయోజనాలు సాధారణంగా ప్రీమియం మరియు సూపర్-ప్రీమియం క్రెడిట్ కార్డ్‌లపై అందుబాటులో ఉంటాయి. కాబట్టి, అర్హత అనేది పరిగణనలోకి తీసుకోవాల్సిన మొదటి విషయాలలో ఒకటిగా ఉంటుంది . అంతర్జాతీయ ప్రయాణానికి క్రెడిట్ కార్డ్‌ని ఎంచుకునే ముందు, ఆయా సంస్థలు అందించే సేవలు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలి. ఉదాహరణకు, ఒక కార్డ్ కాంప్లిమెంటరీ హోటల్ మెంబర్‌షిప్‌లను అందిస్తే, ఆ ప్రయోజనం ప్రపంచవ్యాప్తంగా వర్తిస్తుందని మీరు నిర్ధారించుకోవాలి. ప్రయాణ ప్రయోజనాలతో పాటు, రివార్డ్ ప్రోగ్రామ్ మరియు ఇతర ఫీచర్‌లు కూడా మీ ఖర్చు విధానాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాలి. తక్కువ ఫారెక్స్ మార్క్-అప్ ఫీజు, కాంప్లిమెంటరీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్, హోటల్ మెంబర్‌షిప్‌లు మరియు ఇతర ప్రయోజనాల ద్వారా అంతర్జాతీయ ప్రయాణంలో గణనీయమైన పొదుపులను పొందడంలో వినియోగదారులకు సహాయపడే క్రెడిట్ కార్డ్‌లలో ఐడిఎఫ్ సి ఫస్ట్ వెల్త్ క్రెడిట్ కార్డ్, హెచ్ డి ఎఫ్ సి గోల్డ్ రేగాలియా క్రెడిట్ కార్డ్,ఎస్ బి ఐ కార్డ్ ఎలైట్, ఏ యు బ్యాంకు జెనీత్ +క్రెడిట్ కార్డ్, వంటివి ఉన్నాయి

బంధన్ మ్యూచువల్ ఫండ్ 'శర్మ జీ కే పాపా' క్యాంపెయిన్- మ్యూచువల్ లెర్నింగ్, గ్రోతే లక్ష్యం



హైదరాబాద్, జూన్ 24 :బంధన్ మ్యూచువల్ ఫండ్ ఫాదర్స్ డేను పురస్కరించుకొని 'శర్మ జీ కే పాపా' క్యాంపెయిన్ ప్రారంభించింది. ఈ సందర్భంగా బంధన్ ఏఎంసీ సీఈవో విశాల్ కపూర్ మాట్లాడుతూ ఈ ఫాదర్స్ డే నాడు బంధన్ మ్యూచువల్ ఫండ్ తండ్రి, పిల్లల సంబంధాన్ని సమకాలీనంగా తీసుకుని ఒక సంతోషకరమైన వీడియోను షేర్ చేశామన్నారు. నేటి తరం పిల్లలు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో తండ్రులను సన్నద్ధం చేయడంలో ముందుంటారన్నారు. పిల్లలు తమ తండ్రులను వివిధ అంశాలలో తెలివిగా ఉండేలా శక్తివంతం చేస్తున్నారని తెలిపారు. 'శర్మ జీ కే పాపా'.. తండ్రులు తమ పిల్లల నుంచి అనేక విధాలుగా నేర్చుకునే ఆధునిక ట్విస్ట్‌ను ప్రదర్శిస్తారమ్నారు. అయినప్పటికీ, కొన్ని ప్రాంతాలలో, తండ్రులు ఇప్పటికీ పైచేయి కలిగి ఉన్నారని, జ్ఞానం ప్రబలంగా ఉందని ఇది చూపిస్తుందన్నారు. 'శర్మ జీ కే పాపా' క్యాంపెయిన్ "'శర్మ జీ కా బేటా' అభివృద్ధి చెందుతున్న బంధాన్ని జరుపుకుంటూ, తరాల మధ్య పరస్పర వృద్ధి, అభ్యాసం ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. తండ్రులు, పిల్లల మధ్య సరదాగా సంప్రదాయ కుటుంబ పాత్రలు అభివృద్ధి చెందుతున్నందున, ఈ కొత్త ప్రచారం కుటుంబాలు సమిష్టిగా జీవితకాల పరస్పర వృద్ధి, ఆర్థిక భద్రతను స్వీకరించడానికి ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ఫాదర్స్ డే, మన వయస్సుతో సంబంధం లేకుండా ఎదుగుతూ, నేర్చుకుంటూ సుసంపన్నం చేసుకోవడానికి 'బద్ధే రహో' స్ఫూర్తిని స్వీకరిద్దామన్నారు. ఈ ఆకట్టుకునే కథనం ద్వారా, బంధన్ మ్యూచువల్ ఫండ్ ప్రధాన బ్రాండింగ్ సందేశాన్ని 'బధతే రహో' అనే ట్యాగ్‌లైన్‌లో పొందుపరిచిందని తెలిపారు. ఆర్థిక భద్రత వ్యక్తులు జీవితాన్ని సంపూర్ణంగా జీవించడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ ట్యాగ్‌లైన్ ప్రతి ఒక్కరినీ నిరంతరం పురోగమింపజేయడానికి, జీవితకాల వృద్ధి ప్రయాణాన్ని స్వీకరించడానికి ప్రోత్సహిస్తుందని తెలిపారు.

సింగరేణి గనుల వేలం ఆపాలి.. కేంద్రానికి కోదండరామ్ అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 24 :సింగరేణి ఉత్తర తెలంగాణకు గుండెకాయ అని తెలంగాణ జన సమితి అధక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. నేడు నాంపల్లిలోని పార్టీ ఆఫీస్‌లో మీడియా సమావేశంలో ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడారు.

ఉత్తర తెలంగాణలో సింగరేణి ద్వారా అనేక మంది జీవితాలు బాగు పడ్డాయని? దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

1989 నుంచి చాలా పబ్లిక్ రంగ సంస్థలను ప్రైవేటు చేశారు, ఆ సమయంలోనే బొగ్గు గనులను కూడా ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడం ప్రారంభం అయింది..

విద్యుత్ ఉత్పత్తి చేసేవారికి గనులు అప్పజెప్పరు, ఈ క్రమంలోనే అక్రమాలు, అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి అని అన్నారు.

సుప్రీం కోర్టు ఈ కేటాయింపులను విశ్లేషించి గనులను కేటాయించేటప్పుడు వేలం పద్ధతిని పాటించి, ఎవరు బహిరంగ టెండర్ వేస్తే వారికే ఇవ్వాలని తీర్పు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు ప్రకారం బొగ్గు గనులను వేలం వేయడానికి అవకాశం కల్పించారు అని అన్నారు.

అది ప్రైవేటీకరణ వల్ల కలిగే అక్రమాలు, అవినీతిని నిలువరించేందుకు వచ్చిన చట్టం అని గుర్తు చేశారు.

ఈ చట్టం వచ్చేనాటికి దేశంలో కోల్ ఇండియా, సింగరేణి ఉన్నా యిని.. అయితే, ఈ చట్టం గనులను కచ్చితంగా వేలం వేయాలని సుప్రీం కోర్టు చెప్పలేదు అని వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను ప్రైవేటీకరన చేస్తామంటే కుదరదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణా అస్థిత్వాలు మరచి నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. సింగరేణి గనుల వేలం ఆపాలి, వీలైతే సింగరేణికి మరిన్ని గనులు కేటాయించాలి, బొగ్గు తవ్వకాలపై సింగరేణికి హక్కు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న అని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు.

ఇంటర్ బెటర్మెంట్ పరీక్ష ఫలితాల్లో పాగి శశాంక్ ప్రతిభ

- రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన పాగి శశాంక్

ఖమ్మం, జూన్ 24 :(నేటినిజం ప్రతినిధి): ఇంటర్మీడియట్ బెటర్మెంట్ పరీక్షా ఫలితాల్లో మధిర ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకి 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం పొందారు.

ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ ఫలితాలలో అల్పోర్స్ హవా

కరీంనగర్, జూన్ 24 : (నేటినిజం ప్రతినిధి) సోమవారం ప్రకటించిబడిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ ఫలితాలలో అల్పోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులతో అఖండ విజయం సాధించారు. బై పీసీ విభాగంలో జె. అంజన 440 మార్కులకు గాను 439 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో (స్టెట్ ఫస్ట్) నిలిచింది. ఎంపీసీ విభాగంలో 30 మంది విద్యార్థులు 470 మార్కులకు 468 మార్కులతో చారిత్రాత్మక విజయం సాధించారు. ఇంతేకాకుండా 81 మంది విద్యార్థులు 467 మార్కులు మరియు 131 మంది విద్యార్థులు 466 మార్కులతో సంచలనం సృష్టించారు. అనేక మంది విద్యార్థులు 465 మార్కులు సాధించడం విశేషం.బైపిసి విభాగంలో స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించడంతో పాటు 4 గురు విద్యార్థులు 438 మార్కులు, 14 మంది విద్యార్థులు 437 మార్కులు మరియు 34 మంది విద్యార్థులు 436 మార్కులు సాధించారు. ఎంఈసి విభాగంలో టి. అఖిల్, వి. రిషిత, యం. శ్రీవల్లికాపటేల్ 500 మార్కులకు 494 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు సిఈసి విభాగంలో బి. గ్రీష్మ, సిహెచ్. నిఖిత 500 మార్కులకు గాను 494 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు. అన్ని విభాగాలలో అత్యద్భుత ఫలితాలు సాధించడం అల్పోర్కు మాత్రమే సాధ్యమని ఈ సందర్భంగా తేలియజేయుచున్నాను. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల ఆహార్నిశల కృషివలన ఇంతటి ఘనవిజయం సాధించామని తెలిపారు.ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ ఫలితాలలో అద్భుత మార్కులు సాధించిన మా అల్పోర్స్ అణీముత్యాలను మరియు వారి తల్లిదండ్రులను అభినందిస్తూ, విజయానికి కృషిచేసిన అల్పోర్స్ అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ స్థాయి ఓపెన్ చాంపియన్ షిప్ కరాటే పోటీలలో సిఎస్‌కెఐ క్రీడాకారులకు పతకాలు

కరీంనగర్, జూన్ 24 : (నేటి నిజం ప్రతినిధి) 22,23 వ తేదీలలో ఛత్తీస్ ఘడ్ లోనీ బిలాస్ పూర్ లో జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో నగరానికి చెందిన కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డో ఇండియా నేషనల్ అకాడెమి (సి ఎస్ కే ఐ)నుండి ముగ్గురు క్రీడాకారులు పాల్గొని మొత్తం 5 పతకాలు అందుకున్నారు.

వివిధ క్యాటగిరి కటా కుమిటి విభాగాలలో +18 ఇయర్స్ క్యాటగిరిలో బి.అనుష,1 గోల్డ్ ,వైవిశ్వక్ సేన్ 1 గోల్డ్,1 బ్రాంజ్,పి. శ్రేయాన్స్ నారాయణ్ 2గోల్డ్ సాధించినట్లు సి ఎస్ కే ఐ ఇండియా చీఫ్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, నేషనల్ జాయింట్ సెక్రెటరీ షిహన్ ఇ. శ్రీనివాస్ తెలిపారు.16 రాష్ట్రాల నుండి నుండి సుమారు 750 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పతకాలు మరియు గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించిన క్రీడాకారుల ను సి. ఎస్ కే ఐ చైర్మన్, బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, కోశాధికారి వంగల శ్రీధర్,ఉపాధ్యక్షులు పెద్ది నందీప్ లు అభినందించారు.

నిర్లక్ష్యం వీడి ఓల్డ్‌బోయిన్‌పల్లి అభివృద్ధిపై దృష్టి సారించండి : ఎమ్మెల్యే కృష్ణారావు

హైదరాబాద్, జూన్ 24 : నిర్లక్ష్యం వీడి ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ అభివృద్ధిపై దృష్టి సారించాలని వివిధ విభాగాల అధికారులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మందలించారు.

సోమవారం ఓల్డ్‌ఓయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి డివిజన్‌లో పరిధిలోని మానసస రోవర్ హైట్స్ నాలా, బోయిన్ చెరువును సందర్శించారు. అనంతరం డివిజన్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో బస్తీవాసులు, కాలనీవాసుల విజ్ఞప్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులను అధికారులు పూర్తి చేయకపోవడం విచారకరం అన్నారు.

చేపట్టిన పనులు పూర్తి చేయకుండా అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని పేర్కొన్నారు. హస్మత్‌పేట చెరువులో గుర్రపు డెక్క పేరుకుపోవడం వలన స్థానిక ప్రజలకు దోమల బెడద అధికమైందని తక్షణమే చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బోయిన్‌చెరువు కట్టను సుందరీకరణ చేసి మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలన్నారు.

ఎస్సీ బస్తీలో కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ గోవర్ధన్‌గౌడ్, డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్‌రావు, జలమండలి అధికారి షంషేర్, టౌన్‌ప్లానింగ్ సూపర్ వైజర్ సోమేశ్, నీటిపారుదలశాఖ ఏఈ లక్ష్మీనారాయణ, విద్యుత్‌శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 2025 నాటికి అయోధ్య రామాలయం పనులన్నీ పూర్తి : నృపేంద్ర మిశ్రా

న్యూఢిల్లీ, జూన్ 24 : అయోధ్య రామమందిరం నిర్మాణ పనులను కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రామమందిరం మొదటి అంతస్తు నిర్మాణం 90శాతం పూర్తయ్యిందని పేర్కొంది. వచ్చే జూలై నాటికి తొలి అంతస్తు పూర్తిగా సిద్ధమవుతుం దన్నారు. మొదటి అంతస్తులో రామ్ దర్బార్‌ను ఏర్పాటు చేయనున్నారు. 2025 మార్చి నాటికి ప్రాకారంతో సహా మందిర్నిర్మాణం పూర్తవుతుం దని చెప్పారు. ఆ తర్వాత తొలి అంతస్తులో రామ్ దర్బార్ విగ్రహాలను పాల రాతితో తయారు చేయనున్నట్లు నృపేంద్ర పేర్కొన్నారు.

ఇందుకోసం రాజస్థాన్‌కు చెందిన నలుగురు శిల్పులతో చర్చలు జరిపారని.. టెండర్ ప్రక్రియ సైతం జారీ చేసినట్లు పేర్కొన్నారు. నెలాఖరులోగా టెండర్లు తెరువనున్నట్లు చెప్పారు. విగ్రహ తయారీకి శిల్పిని ఎంపిక చేస్తారన్నారు. ఇదిలా ఉండగా.. గర్భాలయంలో కొలువుదీరిన రామ్‌లల్లాను దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. ప్రస్తుతం నిత్యం లక్షమందికిపైగా భక్తులు తరలివస్తున్నారు.

వోల్వో సీఈ కొత్త ఈసీ210 ఆవిష్కరణ

హైదరాబాద్, జూన్ 24 :వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ (వోల్వో సీఈ ఇండియా) 'బిల్ట్ ఫర్ భారత్' ఇరవై టన్నుల ఎక్స్‌కవేటర్ కొత్త ఈసీ210ను వోల్వో సీఈ ఇండియా సౌత్ అండ్ వెస్ట్ మార్కెట్ ఏరియా హెడ్ సాను జార్జ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎక్స్‌కవేటర్ అత్యుత్తమ పనితీరు, అసాధారణ ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. 'కరో జ్యాదా కి ఉమీద్' అనే క్యాంపెయిన్ కూడా ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా వోల్వో సీఈ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ డీమిత్రోవ్ కృష్ణన్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ అభివృద్ధికి హైదరాబాద్‌లో ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్, భవిష్యత్తులో మెట్రో విస్తరణ ప్రాజెక్టులకు అనుగుణంగా డబుల్ డెక్కర్ కారిడార్‌తో తెలంగాణ మౌలిక సదుపాయాల కార్యక్రమాల వెనుక ఒక ముఖ్యమైన శక్తిగా అవతరించిందని తెలిపారు. పట్టణ నిర్మాణానికి అధునాతన సామర్థ్యాలతో, ఆంధ్ర, తెలంగాణ మార్కెట్‌లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సరికొత్త ఈ ఎక్స్‌కవేటర్ కచ్చితంగా సరిపోతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో స్థిరమైన, వినూత్నమైన మౌలిక సదుపాయాల వృద్ధికి మా అంకితభావాన్ని సూచిస్తుందన్నారు. ఇరవై టన్నుల క్లాస్ క్రాలర్ ఎక్స్‌కవేటర్ అత్యుత్తమ పనితీరును అందిస్తుందన్నారు. భద్రత, ఆపరేటర్ సౌలభ్యం, సర్వీసింగ్ సౌలభ్యం కలదన్నారు. బెస్ట్-ఇన్-క్లాస్ అటాచ్‌మెంట్ కాన్ఫిగరేషన్ తదుపరి తరం పాజిటివ్ కంట్రోల్ హైడ్రాలిక్స్ సిస్టమ్‌తో ఉందన్నారు. భారత్‌లో తయారు చేసిన టీ3 ఎలక్ట్రానిక్ ఇంజిన్‌తో వస్తుందన్నారు. ఇది తక్కువ ఆర్పీఎం వద్ద కూడా అధిక టార్క్‌ను అందించగలదన్నారు. దూ-ఇట్-ఆల్ ఎక్స్‌కవేటర్ రోడ్డు బిల్డింగ్, రాక్ బ్రేకింగ్, జనరల్ కన్‌స్ట్రక్షన్, వేస్ట్ మేనేజ్‌మెంట్, క్వారీలు, ఇసుక మైనింగ్ మొదలైన ఏవైనా తేలికపాటి, మధ్యస్థ లేదా భారీ-డ్యూటీ అప్లికేషన్‌ల కోసం అధిక విశ్వసనీయత అసాధారణ ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుందన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.